# “మన ఊరు - మన భూమి- మననీరు ”

# హరియాలీ వాటర్‌షెడ్ మార్గదర్శక సూత్రాలపై గ్రామ పంచాయితీలకు, గ్రామ సంఘాలకు శిక్షణా కరదీపిక

# విషయ సూచిక


| క్ర.సం. | విషయము | పేజి నెం. |
|---|---|---|
| 1. | పరిచయ కార్యక్రమం | 2-5 |
| 2. | ప్రజా స్వామ్య పరిపాలన - 73వ రాజ్యాంగ సవరణ | 6-11 |
| 3. | వ్యవసాయము - పేదరికం, గ్రామీణాభివృద్ధి పథకాలు | 12-19 |
| 4. | వాటర్‌షెడ్ నిర్వచనం, ఉద్దేశ్యాలు, పరిణామక్రమం, చతుర్విధ - జలప్రక్రియ | 20-25 |
| 5. | హరియాలీ మార్గదర్శక సూత్రాలు- సంస్థాగత ఏర్పాట్లు - నిధుల కేటాయింపు | 26-31 |
| 6. | వాటర్‌షెడ్ పథకం అమలులో గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం, వినియోగదారులు(రైతుల) బృందం , కూలి బృందాల పాత్ర - సమన్వయంపై విశ్లేషణ | 32-41 |
| 7. | సామాజిక చైతన్యం, సామర్థ్యాల పెంపుదల - ప్రక్రియలు - ప్రణాళికలు | 42-47 |
| 8 | సహజ వనరుల యాజమాన్యం - ప్రక్రియలు - ప్రణాళికలు | 48-60 |
| 9. | వ్యవసాయ పశుగణ ఉత్పాదకత పెంపుదల - ప్రక్రియలు, ప్రణాళికలు | 61-62 |
| 10. | జీవనోపాధుల పెంపుదల - ప్రక్రియలు, ప్రణాళికలు | 63-64 |
| 11. | ప్రాజెక్టు యాజమాన్య చక్రం, వాటర్‌షెడ్ అమలు | 65-68 |
| 12. | మొగలిచెట్ల తాండా గ్రామ విజయ గాథ | 69-72 |
| 13. | సహజ వనరుల యాజమాన్యం, వ్యవసాయ, పశుగణ ఉత్పాదకత, జీవనోపాధుల కల్పన, పెంపుదలపై క్షేత్ర సందర్శన | 73-75 |
| | - అనుబంధం శిక్షకులకు సూచనలు | 76-80 |
| | - మూల్యాంకనం | 81-83 |

# మనఊరు - మన భూమి - మననీరు
# హరియాలీ వాటర్‌షెడ్ మార్గదర్శక సూత్రాలపై
# గ్రామ పంచాయితీలకు, గ్రామ సంఘాలకు శిక్షణా కరదీపిక





సహజవనరుల యాజమాన్య కేంద్రం

**ఎ.యం.ఆర్. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ**

రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030.

ఫోన్ : 040-24015337, 24015959, వెబ్ సైట్ : www.amr-apard.ap.gov.in


సహజవనరుల యాజమాన్య కేంద్రం

**ఎ.యం.ఆర్. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ**

రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030.

# హరియాలీ వాటర్‌షెడ్ మార్గదర్శక సూత్రాలపై గ్రామ పంచాయితీలకు,
# గ్రామ సంఘాలకు శిక్షణా కరదీపిక

మనం ప్రకృతి సిద్ధంగా లభించే సహజ వనరులయిన భూమి, నీరు, వృక్షాలు, జంతు సంపద మొదలయిన వాటిని పూర్తిగా అశ్రద్ధ చేస్తున్నాము. ఇవి రోజు రోజుకు తరిగిపోయి రాబోవు తరాల వారి మనుగడే ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. ప్రకృతిని అశ్రద్ధ చేస్తే జరిగే పరిణామాలేమిటో మనకు ఇప్పటికే అనుభవంలో యున్నది. కావున ఈ విపత్కర పరిస్థితుల నుండి బయట పడాలంటే సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈ సహజ వనరులు ప్రజల భాగస్వామ్యంతో కాపాడుకోవలెనని 'హరియాలి మార్గదర్శక సూత్రాలు' విశదీకరిస్తున్నాయి. ప్రజలను సమీకరించి బోధించి, కార్యోన్ముఖుల్ని చేయడం ఈ శిక్షణా కార్యక్రమ లక్ష్యం.

**శిక్షణా కార్యక్రమ ఉద్దేశ్యాలు:**

1. గ్రామీణాభివృద్ధి పథకాలు, హరియాలి మార్గదర్శక సూత్రాలపై అవగాహన ఏర్పరచడం
2. వర్షం కురిసిన చోట నీరు ఇంకునట్లు చేసి, భూగర్భ జలాలను పెంపొందించుకొనడం, భూమిలేని, చిన్న కమతాలు ఉన్నవారి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పై అవగాహన కల్పించడం.
3. వ్యవసాయ పశుపోషణ రంగాలలో ఉత్పాదకతను పెంపొందింపు చేసుకొనే విధానాలను, గ్రామీణ జీవనోపాదులపై అవగాహన కల్పించడం.

**శిక్షణ పొందేవారు :**

గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, గ్రామ సంఘాలు

**శిక్షణా స్థలం :**

జిల్లా స్థాయి జీవనోపాధుల సంస్థ/ క్లష్టరు స్థాయి జీవనోపాధుల సంస్థలు

**శిక్షణా కాలం :**

3 రోజులు

## మొదటి రోజు
## సెషన్ - 1
# పరిచయ కార్యక్రమం

**శిక్షణాంశము :**

పరిచయాలు – శిక్షణ నుండి నేర్చుకొనదల్చిన అంశాలు, శిక్షణా ఉద్దేశ్యాల విశ్లేషణ, శిక్షణ నియమాలు గుర్తింపు.

**ఉద్దేశ్యం :**

1. పరిచయాల ద్వారా ఒకరినొకరు గుర్తించగలుగుతారు
2. శిక్షణ నుండి ఏమి ఆశిస్తున్నారో శిక్షణ పొందేవారు విశ్లేషించగలుగుతారు.
3. శిక్షణా ఉద్దేశ్యాలను తెలుసుకొనగలుగుతారు.
4. శిక్షణా నియమాలను పెట్టుకుని పాటించడానికి సమాయత్తమవుతారు.

**సమయం :** 60 ని.లు

**కావలసిన శిక్షణా పరికరాలు :** బోర్డు, మార్కర్లు

**శిక్షణా పద్ధతి :**

| క్రమ సంఖ్య | శిక్షణాంశం | సమయం | పద్ధతి | కావలసిన వస్తువులు |
|---|---|---|---|---|
| 1. | పరిచయాలు | 30ని.లు | ఆట | బోర్డు, మార్కర్లు |
| 2. | శిక్షణ నుండి నేర్చుకొనదల్చిన అంశాల విశ్లేషణ | 10ని.లు | విశ్లేషణ, చర్చ | బోర్డు, మార్కర్లు |
| 3. | శిక్షణా ఉద్దేశ్యాలు | 15ని.లు | విశ్లేషణ | బోర్డు, మార్కర్లు |
| 4. | శిక్షణా నియమాలు | 5 ని.లు | చర్చ | బోర్డు, మార్కర్లు |

**పద్ధతి – 1 : పరిచయ కార్యక్రమం** (ఆట)

1. శిక్షకులు తమను తాము పరిచయం చేసుకొన్న తర్వాత శిక్షణకు శిక్షణ పొందే వారిని స్వాగతం పలికి, ఈ విధంగా చెప్పాలి. "ఇప్పుడు మనందరం ఒకరినొకరు పరిచయం చేసుకుందాం" అని తెలియజేయాలి. ముందుగా అందరు కూర్చునే విధానం వలయాకారం "◡" లో ఉండేటట్లుగా చూసుకోవాలి.

ఆ తరువాత వచ్చిన వారి సంఖ్యను చూసుకొని మనసులో రెండు భాగాలుగా అనుకోవాలి (ఉదా : 30మంది ఉంటే 15, 15గా విభజించాలి) ఇప్పుడు ఒకటి, రెండు అని 15 వరకు చెప్పమనాలి. అలా చెప్పిన తరువాత మరల సగం నుండి ఒకటి రెండు చెప్పమని ఒకటి నుండి పదిహేను వరకు నంబర్లు చెప్పించాలి.

ఇప్పుడు ఒకటి నెంబరు కలిగిన ఇద్దరును ఒక గ్రూపుగా, రెండు నెంబరు కలిగిన వారిని రెండవ గ్రూపుగా అనగా ఇద్దరిద్దరు చొప్పున 15 గ్రూపులు ఒకే నెంబరు కలిగిన వారిని కలిసి మాట్లాడుకుని పరిచయం చేసుకొనేలాగా ప్రోత్సహించాలి. అందరూ తరగతి గదిలో నిలబడి లేదా అటు ఇటు తిరుగుతూ మాట్లాడుకొనవచ్చునని సూచించాలి.

పరిచయంలో ఏ విషయాలు మాట్లాడుకోవాలో తెలియజేయాలి. ఉదా : వారి పేరు, గ్రామం, హోదా, వారి ఇష్టాలు, ఇప్పటి వరకు గ్రామానికి సంబంధించిన ఎటువంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారో మొదలైన విషయాలపై చర్చించుకొనమని ప్రోత్సహించాలి. శిక్షకులు కూడా మిగిలిన శిక్షకుల వివరాలు తెలుసుకొని వారిని పరిచయం చేసే విధంగా తయారుగా ఉండాలి. సమయం 5 ని.లుగా తెలియజేయాలి. ఒకరికొకరు మాట్లాడుకున్న తరువాత మరల ఎవరి స్థానాలకు వారిని వెళ్ళి కూర్చొమని చెప్పాలి. తరువాత ఇద్దరిద్దరు చొప్పున ముందుకు రమ్మని, వారు పరిచయం చేసుకున్న వ్యక్తికి సంబంధించిన వివరాలను తెలియజేయమని చెప్పాలి. ఇప్పుడు ఒకరి గురించి మరొకరు శిక్షణ పొందేవారికి పరిచయం చేస్తారు. చివరగా శిక్షకులు కూడా పరిచయం చేసుకోవాలి. పరిచయ కార్యక్రమ సమయంలో హాస్య సంభాషణలు కూడా మధ్యమధ్యలో ప్రోత్సహించాలి. ఎవరైనా చిన్న గీతాన్ని ఆలపించినా ప్రోత్సహించాలి.

**శిక్షకులకు సూచనలు :**

1. శిక్షకులు పరిచయం కార్యక్రమం గురించి శిక్షణ పొందేవారికి అర్థమయ్యేలా క్లుప్తంగా వివరించి నెంబర్లు చెప్పించేటప్పుడు వారికి వారి నెంబరు గుర్తుంచుకోవాలని తెలియజేయాలి.
2. ఇద్దరిద్దరిగా గ్రూపులు చేసేటప్పుడు ఎదుటి వ్యక్తికి సంబంధించిన వివరాలు మాట్లాడి, తెలుసుకోవాలని తెలియజేయాలి.
3. ఎవరికైనా విషయం అర్థం కాకపోతే వారి వద్దకు వెళ్ళి వివరించాలి. ఎవరు మిగలకుండా అందరూ పరిచయం అయ్యేలాగా జాగ్రత్త తీసుకోవాలి.

**పద్ధతి – 2 : శిక్షణ నుండి నేర్చుకొనదల్చిన అంశాల విశ్లేషణ**

ఈ శిక్షణ నుండి మీరు ఏమి తెలుసుకోవాలని అనుకుంటున్నారు/ఆశిస్తున్నారు? అని శిక్షణ పొందేవారిని ప్రశ్నించాలి.

శిక్షణ పొందేవారు చెప్పే అంశాలలో వాటర్‌షెడ్ పథకానికి సంబంధించి, అమలుకు సంబంధించి వారు నేర్చుకోవాలనుకుంటున్న విషయాలను బోర్డుపై ఒక ప్రక్క వ్రాయాలి. మరొక ప్రక్క శిక్షణతో సంబంధంలేని విషయాలను వ్రాయాలి. తరువాత శిక్షణతో సంబంధం వున్న అంశాలను చదువుతూ వీటి గురించి ఈ మూడు రోజుల కార్యక్రమంలో మనం తెలుసుకుంటాం అని తెలియజేయాలి.

శిక్షణతో సంబంధంలేని విషయాలను గురించి విశ్లేషిస్తూ వీటికి సంబంధించి వివరణలు తర్వాత కార్యక్రమాల్లో మనం తెలుసుకోవడం జరుగుతుంది అని తెలియజేయాలి.

**పద్ధతి 3 : శిక్షణా ఉద్దేశ్యాలు**

శిక్షణా ఉద్దేశ్యాలను చార్టు రూపంలో చూపించి విశ్లేషించాలి. వారు ఆశిస్తున్న అంశాలు ఇందులో పొందుపరిచినట్లుగా తెలియజేయాలి.

**చార్టు :**

1. **గ్రామీణాభివృద్ధి పథకాలు, హరియాలి మార్గదర్శక సూత్రాలపై అవగాహన ఏర్పరచడం.**
2. **వాటర్‌షెడ్ ప్రణాళిక, అమలు, పర్యవేక్షణలో గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం పాత్రలపై అవగాహన**
3. **వర్షం కురిసిన చోట నీరు ఇంకునట్లు చేసి, భూగర్భ జలాలను పెంపొందించుకొనడం, భూమిలేని, చిన్న కమతాలు ఉన్నవారి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పై అవగాహన కల్పించడం.**
4. **వ్యవసాయ పశుపోషణ రంగాలలో ఉత్పాదకతను పెంపొందింపు చేసుకొనే విధానాలను, గ్రామీణ జీవనోపాదులపై అవగాహన కల్పించడం.**

**పద్ధతి 4 : శిక్షణా నియమాలు**

ఈ పద్ధతి తరువాత ఎవరైనా ఇంకా శిక్షణా కార్యక్రమానికి హాజరు అవుతూ ఉంటే ఆ కొత్తగా వచ్చిన వారు గుమ్మం దగ్గరకు రాగానే గట్టిగా చప్పట్లు కొట్టాలని తెలియజేయాలి. ఈ విధంగా ఆలస్యంగా హాజరైన వారి పట్ల నియమం మనం పెట్టుకోవాలని సూచించాలి. శిక్షణా కార్యక్రమం ఎవరికోసం? అని ప్రశ్నించాలి. మనకోసం కనుక సమయాన్ని వృధా చేయకుండా మనం కొన్ని కట్టుబాట్లు నియమాలు మనకు మనమే పెట్టుకుందాం అని సూచించాలి. వారు చెప్పిన అంశాలలో ముఖ్యమైన ఈ క్రింది అంశాలు బోర్డుపై వ్రాయాలి.

- సమయాన్ని పాటించటం.
- ఒకరి తరువాత ఒకరు మాట్లాడటం.
- అందరికి వమాట్లాడటానికి అవకాశం ఇవ్వడం.

♦ సెల్‌ఫోన్ సైలెంట్ మోడ్‌లో పెట్టుకోవడం.

♦ అందరూ పాల్గొనడం.

పై నియమాలన్నీ చార్టుపై వ్రాయించి గోడకు అతికించేలా చూసుకోవాలి. ఏదైనా నియమాన్ని పాటించకపోతే వెంటనే ఆ చార్టుపై దృష్టి పెట్టి, మనమే నియమాలు వ్రాసుకున్నాం కదా! అని గుర్తు చేయాలి. శిక్షణ పొందే వారి నుండి ఒకరిద్దరిని ఎంపిక చేసి అందరూ సమయానికి హాజరు అయ్యేలాగా చూసుకునే న్యాయకత్వపు బాధ్యతలు అప్పజెప్పాలి.

**శిక్షకులకు సూచనలు :**

1. ఈ కార్యక్రమాన్ని ఒకరు ఫెసిలిటేట్ చేస్తుంటే మిగిలిన వారు సహకరించాలి.
2. ప్రతిరోజూ శిక్షణా కార్యక్రమ క్రమాన్ని ఒకరు గమనించేలా ప్రోత్సహించాలి. వారు ఆ విధానాన్ని అంతటిని మరుసటి రోజూ ఉదయం శిక్షణా కార్యక్రమం ముందు ఉంచాలి.
3. ఎవరైనా ఒక మంచి విషయాన్ని చెప్పినట్లయితే వారిని ప్రోత్సహిస్తూ చప్పట్లు కొట్టించాలి. ఇదే పద్ధతి శిక్షణ పూర్తయ్యే వరకు పాటించాలి.
4. ఉదాహరణలతో వారికి బాగా అర్థమయ్యే సామెతలతో వారికి హత్తుకొనేలాగా వివరణ ఇవ్వాలి.
5. చదువురాని కారణంగా ముభావంగా వున్న వారిని, మహిళలని చర్చలలో పాల్గొనేటట్లుగా ప్రోత్సహించాలి.
6. సెషన్ వారీగా సమయపాలన పాటించేలాగా చూసుకుని ముఖ్యమైన విషయాలు శిక్షణ పొందేవారు అవగాహన చేసుకొనేలాగా చలోక్తులతోనూ, ఉదాహరణలతోనూ తెలియపరచాలి. ఎక్కువగా వాటర్‌షెడ్ సమర్థవంతంగా అమలు జరిగిన గ్రామాల విషయాలను సెషన్‌కు అనుగుణంగా ప్రస్తావించాలి.
7. శిక్షకులు సరళమైన భాషలో, ఆ ప్రాంతంలో వాడే పదాలను వాడి శిక్షణ పొందే వారికి అర్థమయ్యేలా అవగాహన ఏర్పరచాలి.

# మొదటి రోజు
## సెషన్ - 2
# ప్రజా స్వామ్య పరిపాలన - 73వ రాజ్యాంగ సవరణ

**శిక్షణాంశము :**

ప్రజాస్వామ్య పరిపాలన - 73వ రాజ్యాంగ సవరణ

**ఉద్దేశ్యం :**

1. ప్రజాస్వామ్య పరిపాలన ,73వ రాజ్యాంగ సవరణ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో గ్రామ పంచాయితీలు చట్ట బద్ధత కలిగి యుండటం గురించి అవగాహన కల్పించడం.

**సమయం :** 30 ని.లు

**కావలసిన శిక్షణా పరికరాలు :** చార్టు, బోర్డు, మార్కర్లు

**శిక్షణా పద్ధతి :**

| క్రమ సంఖ్య | శిక్షణాంశం | సమయం | పద్ధతి | కావలసిన వస్తువులు |
|---|---|---|---|---|
| 01. | ప్రజాస్వామ్య పరిపాలన - 73వ రాజ్యాంగ సవరణ | 30ని.లు | విశదీకరణ, విశ్లేషణ | చార్టు, బోర్డు, మార్కర్లు |

**పద్ధతి : ప్రజాస్వామ్య పరిపాలన - 73వ రాజ్యాంగ సవరణ**


శిక్షకులు ప్రజాస్వామ్య పరిపాలన గురించి ఈ క్రింది విధంగా శిక్షణ పొందే వారికి తెలియజేయాలి.

**"ప్రజల మనోభావాలను అద్దంపట్టేలాగా స్వపరిపాలన ఉంటే నిజమైన స్వపరిపాలన" - గాంధీజీ**

ప్రజాస్వామ్య పరిపాలన అంటే ప్రజలందరు పరిపాలనలో పాలు పంచుకోవడమే. నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలందరూ దేశ పరిపాలనలో భాగస్వామ్యులు. మన భారతదేశం వంటి పెద్ద దేశంలో, అన్ని వేళలా ప్రజా సమస్యలను పరిష్కరించాలంటే ప్రభుత్వానికి ఎంతో కష్టమైన పని. అంతేకాకుండా, స్వాతంత్ర్యం తరువాత, బాగా క్షీణ దశలో ఉన్న మన గ్రామాలను, గ్రామ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచవలసిన అవసరం, అన్నిటికంటే ముఖ్యమైన అవసరమని గుర్తించారు. గ్రామ ప్రజలే, మన దేశంలోని జాతీయ వనరులన్నిటిలో ఎంతో విలువైన వారని తెలుసుకొన్నారు. అయితే గ్రామాభివృద్ధికి సంబంధించిన సమస్యలు ఎక్కువేకాక, చాలా క్లిష్టమైనవి. వీటిని పరిష్కరించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒక్కరి వల్లకాదు.

ఏ ప్రాంతంలో వారు, వారి వారి అవసరాల మేరకు అభివృద్ధి చెంది, వారి సమస్యలను వారే పరిష్కరించుకోవటం, వారి వనరులను వారే సమకూర్చుకోవడం వంటి, అధికార వికేంద్రీకరణ జరిగి, క్రింది స్థాయి నుంచే స్వయం సమృద్ధిని సమకూర్చడం జరగాలి. ఇది ప్రజాస్వామిక వికేంద్రీకరణ లేదా స్థానిక స్వపరిపాలనా విధానం ద్వారానే సాధ్యం. అందుకే మన రాజ్యాంగమును, ఈ విధంగా రూపుదిద్దారు.

స్థానిక పరిపాలనా విధానంలో స్థానిక వ్యవహారాలను చూసుకొను బాధ్యత ప్రజలకు ఇవ్వబడుతుంది. స్థానిక స్వపరిపాలనా సంస్థలు అంటే ప్రజలచే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నుకోబడి పాలనా వ్యవహారాలను చూసుకొనే సంస్థలు (అంటే జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీ) మరియు ప్రజలు కలిసి స్వయం ప్రతిపత్తి కలిగి, ప్రజాహిత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వారి సమస్యలను వారే పరిష్కరించుకొని, వారి అభివృద్ధికి మరియు దేశాభివృద్ధికి తోడ్పడటాన్ని స్థానిక పరిపాలనా అంటారు. ఇందుకు గ్రామ పంచాయితీలే తొలిమెట్టు అని తెలియపరచాలి. బోర్డుపై మూడు సంస్థల వరుస క్రమాన్ని వేసి వివరించాలి.




తరువాత స్వాతంత్రం వచ్చిన తరువాత 1952 నుండి సమాజ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 1959లో ప్రజల అవసరాలను తీర్చేందుకు మూడు అంచెల పంచాయితీ రాజ్ విధానం అమలులోకి వచ్చింది. పిదప మధ్య స్థాయిలో మండలాలు ఏర్పడ్డాయి. ఈ విధంగా స్థానిక స్వపరిపాలన రూపొందింది.


**73వ రాజ్యాంగ సవరణ:**


ఏ అభివృద్ధి పథకమైనా ప్రజలకు అందాలంటే ఆ పథకం అమలులో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి ఉండాలి. స్థానికంగా అదే ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల నుండి ఎన్నిక కాబడిన ప్రతినిధుల ద్వారా నిర్వహించబడుతున్న స్థానిక సంస్థలు నిధులు లేక, చట్ట బద్ధత లేక ఎన్నికలు సక్రమంగా జరుగక, మహిళలకు, బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం లేక, విధులు, యంత్రాంగం కూడా వారి చేతిలో లేక అనుకున్న విధంగా ఫలితాలు సాధించలేకపోయాయని గుర్తించడం జరిగింది. ఆ క్రమంలోనే 73వ రాజ్యాంగ సవరణ ద్వారా మూడు అంచెల వ్యవస్థ ఏర్పాటు చేయబడింది, మహిళలకు బలహీన వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పించబడింది, ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఏర్పాటుచేయబడింది, వనరుల కేటాయింపు కొరకు ఆర్థిక సంఘం ఏర్పాటుచేయబడింది. అంతేకాకుండా ఈ క్రింది 29 అంశాలకు సంబందించి విధులు, నిధులు, యంత్రాంగం, మూడు అంచెల స్థానిక సంస్థల పర్యవేక్షణలో అమలు జరగాలని నిర్ణయించటం జరిగింది. ఈ విషయాన్ని ప్రశ్నల ద్వారా విశ్లేషిస్తూ అవగాహన ఏర్పరచి ఈ క్రింది చార్టును ఉపయోగించి ఈ క్రింది పనులు స్థానిక సంస్థల పర్యవేక్షణలు అమలు జరగడానికి రాజ్యాంగ సవరణ జరిగింది అని తెలియపరచాలి.


చార్టు

## 73వ రాజ్యాంగ సవరణలోని 29 అంశాలు









































17. సాంకేతిక శిక్షణ మరియు వృత్తి విద్య




18. వయోజన మరియు అనియత విద్య



19. గ్రంథాలయాలు



20. సాంస్కృతిక కార్యక్ర



21. మార్కెట్లు మరియు సంతలు



22. ఆరోగ్యము



23. కుటుంబ సంక్షేమము



24. స్త్రీ శిశు సంక్షే



**శిక్షకులకు సూచనలు :**

- చార్టు చూపించి విశ్లేషించేటప్పుడు రాజ్యాంగంలో సూచించిన విధంగా 29 అంశాలకు సంబంధించిన విధులు, నిధులు, యంత్రాంగం స్థానిక సంస్థల పరిధిలో అమలు జరిగినప్పుడు ప్రజల అవసరాలు తీర్చడానికి వీలౌతుందని, తెలియజేసి ప్రజల భాగస్వామ్యంతో పథకాల అమలు చేసుకోవడానికి ప్రజలకు దగ్గరగా ఉన్న సంస్థలను స్థానిక సంస్థలు అని తెలియపరచాలి.
- పైన సూచించిన 29 విధులలో వ్యవసాయం, చిన్న తరహా నీటి పారుదల, నీటి యాజమాన్యం, మంచి నీరు, గ్రామీణ పేదరిక నిర్మూలన, భూమి అభివృద్ధి పనులు, గ్రామీణ ఉపాధి కల్పన, చిన్న తరహా కుటీర పరిశ్రమలు, వంట చెఱకు, పశువుల మేత, సాంకేతిక శిక్షణ మరియు వృత్తి విద్య, బలహీనవర్గాల సంక్షేమం, కమ్యూనిటీ ఆస్తుల పరిరక్షణ మొదలైన అంశాలు వాటర్‌షెడ్ పథకం అమలులో భాగంగా ఉన్నాయి అని తెలియజేయాలి.
- ఈ రాజ్యాంగ సవరణ ఆధారంగా గ్రామ పంచాయితీల ద్వారా గ్రామీణాభివృద్ధి పథకాలు అమలు పరచడంలో భాగంగా 'హరియాలి' వాటర్‌షెడ్ మార్గదర్శక సూత్రాలు రూపొందించుకొనడం జరిగింది అని తెలియపరచాలి.
- గ్రామ పంచాయితీలు ప్రజల భాగస్వామ్యంతో (అనగా స్వయం సహాయక సంఘాలు, రైతులు, కూలీలు, వెనుకబడిన తరుగతుల వారు) ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలియపరచాలి. అంటే అన్ని గ్రామీణాభివృద్ధికి సంబంధించిన అంశాలు స్థానిక సంస్థలు ప్రజల అవసరాలకనుకూలంగా, ప్రజల భాగస్వామ్యంతో నిర్వర్తించుకోవాలని గుర్తింపచేయాలి.

## మొదటి రోజు
## సెషన్ - 3
# వ్యవసాయము - పేదరికం, గ్రామీణాభివృద్ధి పథకాలు

**శిక్షణాంశము :**

అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి పథకాలు

**ఉద్దేశ్యం :**

1. వ్యవసాయము, సాగునీరు - పేదరికం గురించి విశ్లేషణ చేయగలగడం.
2. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు అవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన ఏర్పర్చడం.

**సమయం :** 45 ని.లు

**కావలసిన శిక్షణా పరికరాలు :** చార్టు, మార్కర్లు,


**శిక్షణా పద్ధతి :**

| క్రమ సంఖ్య | శిక్షణాంశం | సమయం | పద్ధతి | కావలసిన వస్తువులు |
|---|---|---|---|---|
| 01. | పేదరికం - కారణాలు, అభివృద్ధి నిర్వచనం-అభివృద్ధికి దోహదపడే అంశాలు | 15ని.లు | చర్చ, విశ్లేషణ | మార్కర్లు, బోర్డు, |
| 02. | గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు అవుతున్న గ్రామీణ అభివృద్ధి పథకాలు | 15ని.లు | విశ్లేషణ, పరస్పర చర్చ | చార్టు, మార్కర్లు |
| 03. | ఆంధ్రప్రదేశ్ భూమి నీరు చెట్ల చట్టం | 15ని.లు | కరపత్రం - చర్చ | కరపత్రం - చర్చ |

**పేదరికానికి కారణాలు :**

- దేశ తలసరి ఆదాయం - వ్యవసాయం ద్వారా 24%
- 70% ప్రజల వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారు.
- వ్యవసాయం చేస్తున్న వారిలో చిన్న, సన్న కారు రైతులు - 70%
- గ్రామీణుల జీవనాధారమైన సహజవనరుల క్షీణత
- భూమి ఉత్పాదకత తగ్గుదల
- జనాభా పెరుగుదల
- పారిశ్రామికాభివృద్ధి నెమ్మదిగా జరగడం.

- ప్రత్యామ్నాయ జీవనోపాధుల కొరత
- ప్రపంచీకరణ
- వ్యవసాయ పెట్టుబడులు అధికం కావడం.
- వ్యవసాయ దిగుబడుల తగ్గుదల
- కరువు
- నిరక్షరాస్యత
- సామాజికంగా వెనుకబడి వుండటం.



**అభివృద్ధి నిర్వచనం :**

**"సుస్థిరాభివృద్ధి అంటే భావితరాల అవసరాలకు భంగం కలుగకుండా ప్రస్తుత అవసరాలు తీర్చుకొనగలగడం" - ఐక్య రాజ్య సమతి**

**అభివృద్ధికి దోహదపడే అంశాలు :**

- అన్ని పథకాలను ప్రజలు సక్రమంగా పొందగలిగి, వినియోగించుకొనగలగడం.
- గ్రామీణ ప్రజల అవగాహన నైపుణ్యాలు పెంపొందించు విధానాలు.
- ప్రజల అందరి మధ్య సమన్వయం సహకారం ఉండడం.
- పేదల, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం.
- సుస్థిర సంస్థాగత ఏర్పాట్లు ఉండటం.

**పద్ధతి 2 : గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు :**

గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా అమలవుతున్న గ్రామీణ అభివృద్ధి పథకాలైన జాతీయ ఉపాధి హామీ పథకం, ఇందిర ప్రభ, వాటర్‌షెడ్ పథకం గురించి చార్టును చూపించి, అమలు గురించి విశ్లేషించాలి. కరువు తీవ్రతను ఎదుర్కొనటానికి, వలసలు నివారించటానికి ప్రజల స్థితి గతులు మెరుగుపరుచుకోవడానికి గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధ పథకాలు అమలు పరుచుకొంటున్నట్లుగా గుర్తించేటట్లు ఫెసిలిటేట్ చేయాలి.

**వాటర్‌షెడ్ పథకం:**

వాటర్‌షెడ్ పథకం గురించి సెషన్ 4 నందు ఇచ్చిన వివరణను అవగాహన చేసుకొని క్లుప్తంగా వివరించాలి.

**గ్రామీణ ఉపాధి హామీ పథకం:**

గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కూలీల బతుకులకు భద్రత కల్పించడం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రధాన లక్ష్యం. నైపుణ్యం లేని పనులను చేయడానికి ముందుకు వచ్చే ప్రతి కూలీ కుటుంబానికి

ఏడాదిలో కనీసం 100 పనిదినాలు కల్పించడం, పని కల్పించలేకపోతే నిరుద్యోగభృతి చెల్లించడం, పనిచేసే చోట తగిన సౌకర్యాలు కల్పించడం ఈ చట్టంలో పొందుపర్చిన ముఖ్యమైన అంశాలు... దానికి తగ్గట్టుగా లక్ష్యాలు, విధి విధానాలు, అమలు వ్యవస్థలతో పాటు నిబంధనలను ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలను కూడా నిర్వచించారు. ఈ చట్టాన్ని ఆగస్టు 23, 2005న పార్లమెంట్ ఆమోదించింది, ఫిబ్రవరి 2, 2006 నుండి అమలులోకి వచ్చింది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆధారంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధిహామీ పథకమును రూపొందించడం జరిగింది. ఈ పథకం రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అమలు జరుగుతున్నది.

- రిజిష్టరు చేసుకున్న ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో కోరిన మీదట 100 రోజులకు తక్కువ కాకుండా పనిని కల్పిస్తారు.
- వేతనం కనీసం 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా చెల్లిస్తారు.
- స్త్రీ, పురుషులకు సమానంగా వేతనం చెల్లిస్తారు.
- వారు చేసే పనులను యంత్రాలతో చేయించరు. కాంట్రాక్టర్లను నియమించరు.
- గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ, (గ్రామ సభలో గుర్తించిన) మండల స్థాయిలో మండల పరిషత్, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఆమోదం పొందిన పనులను మాత్రమే చేపడతారు.

**ఆంధ్రప్రదేశ్ సమగ్ర భూ అభివృద్ధి పథకం (ఇందిరప్రభ)**

గ్రామీణ ప్రాంతాలలో పేదల జీవనోపాధులకు భూమి ప్రధానమైన వనరు, సామాజికంగా వెనుకబడిన వర్గాలు ఉత్పాదక భూములు కలిగి ఉన్నపుడు వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చడమే కాక, సామాజిక సాధికారికతని కూడా సాధించి పెడుతుంది.

**పథకం ఉద్దేశాలు :**

పేదల అసైన్డ్ భూములు, పేదలకున్న భూములను అభివృద్ధి పరచడంపై కేంద్రీకరించి వాటిని ఉత్పాదక వనరులుగా మార్చి (పేదలకు సమగ్రమైన, సపూర్ణమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం, సమగ్ర నూ అభివృద్ధి ప్రాజెక్టు ఉద్దేశం. ఈ పథకం లక్ష్యం సన్న, చిన్న కారు రైతులు, వారి అనుత్పాదక భూములను అభివృద్ధి పరచడం ద్వారా, అనువైన వ్యవసాయ, వ్యవసాయేతర చర్యల ద్వారా జీవనోపాధులను, ఆహార భద్రతను సాధించడం ఈ పథకం ఉద్దేశం.

**పథకం పూర్తయ్యేనాటికి ఆశించే ఫలితాలు:**

- పథకం పరిధిలోని భూములన్నీ చెట్లు, పచ్చదనంతో నిండి ఉండి భూముల ఉత్పాదకతను పెంపొందించడానికి అవసరమైన అన్ని పనులు చేపట్టి ఉండాలి.
- పథకం పరిధిలోని భూములన్ని కుటుంబ ఆహార, వంటచెరుకు, పశుగ్రాసం వంటి అవసరాలను తీర్చేలా పశుపోషణతో కూడుకున్న వైవిధ్య వ్యవసాయ విధానంలో ఉంటాయి.

**చార్టు : అభివృద్ధి పథకాలు**

**1.** **వాటర్‌షెడ్ పథకం**






**2.** **ఉపాధి హామీ పథకం**



**3.** **సమగ్ర భూ అభివృద్ధి పథకం**

**[illegible] :**

1. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు జరుగుతున్న ఇందిర ప్రభ, నీటి పరివాహక ప్రాంత అభివృద్ధి పథకం (వాటర్‌షెడ్), జాతీయ ఉపాధి హామీ పథకం యొక్క లక్ష్యాలను విశదీకరించాలి.
2. గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో లోటుపాటులను, పేదలను గ్రూపుల నందు చేర్చటం, మహిళలు, వెనుకబడిన తరగతులకు ప్రాధాన్యత, ప్రజల భాగస్వామ్యంతో పథకాల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ చేయడం, సమన్వయం గురించిన అంశాలను విశ్లేషించాలి.

**పద్ధతి 3 : ఆంధ్రప్రదేశ్ భూమి, నీరు, చెట్ల చట్టం - 2002**

భూమి, నీరు, చెట్లను రక్షించటానికి అమలులోనికి వచ్చిన చట్టం అయిన APWALTA గురించి కరపత్రాన్ని ఇచ్చి చర్చింపచేయడం.

# కరపత్రం
# ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్ల చట్టం 2002

గడిచిన కొన్ని సంవత్సరాలు మన రాష్ట్రంలో కరువు విలయతాండవం చేసింది. ఈ నేపథ్యంలో, రైతులు వ్యవసాయం కొరకు బోరు బావులను తవ్వడం వలన భూగర్భ జలాలు త్వరితగతిన తరిగిపోయాయి. ఇంతేకాకుండా ఆశాస్త్రీయంగా మరియు విచక్షణా రహితంగా బోరుబావులను తవ్వడం మూలంగా తవ్విన బోర్లు విఫలమవ్వడం వల్ల రైతులు అధికంగా నష్టాలకు గురవ్వడమే గాక ఆత్మహత్యలకు గూడా పాల్పడుతుండేవారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీరు, భూమి మరియు చెట్లు చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ చట్టం 19-4-2002 నుండి అమలులోకి వచ్చింది.

**ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు :**

- ప్రతి బోరు / బావిని తప్పక రిజిష్టర్ చేయించడం.
- కొత్తగా తవ్వదలచిన ప్రతి బావికి ముందుగా స్థానిక మండల రెవెన్యూ అధికారి ద్వారా అనుమతి పొందడం
- వ్యాపార నిమిత్తమై భూగర్భ జలాల వాడకాన్ని నిరోధించడం.
- త్రాగునీటి వనరులను పరిరక్షించడం.
- నోటిఫై చేసిన గ్రామాలలో సాగునీటి కొరకు కొత్తబావులకు అనుమతి నిరాకరించడం.
- రాష్ట్రంలోని డ్రిల్లింగు రిగ్గులనన్నింటిని రిజిష్టర్ చేయించడం.
- అనుమతి కోరే ప్రతి బోరుకు తప్పక ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టడఐం
- వాన నీటి సంరక్షణ కట్టడాలను ప్రోత్సహించడం.
- విచక్షణా రహితంగా చెట్లను నరకటానికి నిరోధించడం.
- భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడడం.

దానికి అనుగుణంగా 6-11-2004న G.O.Ms. No.339 PR & RD Dept. ద్వారా ప్రభుత్వం సమగ్రమైన నిబంధనలను కూడా ప్రకటించడమైనది.

కొత్తగా బోర్లను తవ్వడానికి పెట్టుకున్న తరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి ఆమోదించడానికి, అలాగే బోర్లు విఫలమయినప్పుడు రైతులకు సహకారమందించడానికి అన్ని వ్యవసాయ బోర్లకు నష్టపరిహార సదుపాయాన్ని కలలిపంచే ఉద్దేశ్యంతో సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశ పెట్టడం అనేది ఇందులో అత్యంత ప్రధానాంశం.


ఎ) సింగిల్ విండో (ఏక గవాక్ష) వ్యవస్థ : రైతులు ఎం.ఆర్.ఓ./గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంటారు. APTRANSCO వారి నుండి వద్యుచ్ఛక్తి సదుపాయాన్ని, అలాగే భూగర్భజల వనరుల శాఖ నుండి నీటి లభ్యత సమాచారాన్ని తీసుకున్న తర్వాత, ఈ రెండు అందుబాటులో ఉన్నప్పుడు ఎం.ఆర్.ఓ. బోరు తవ్వడానికి అనుమతిని ఇస్తారు.

బి) కొత్త బోరు బావులకు నష్టపరిహారం సదుపాయం : ఎం.ఆర్.ఓ. నుండి అనుమతిని పొందిన తర్వాత బోరు బావులు తవ్వినప్పుడు, అవి ఏ కారణం చేతనైనా విఫలమయినట్లయితే, రైతులు నష్టాలకు గురికాకుండా ఉండేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2006–2007 సంవత్సరము నుండి కొత్తగా తవ్వుకోదలచిన ప్రతి బోరుకూ భీమా సదుపాయం కల్పించవలెనని నిశ్చయించినది. భీమా సొమ్ము ప్రభుత్వమే భరిస్తుంది. ఒకవేళ బోరు బావి విఫలమయితే అందుకు నష్టపరిహారంగా 10,000/– రూపాయల వరకు భీమా సొమ్ము చెల్లించబడుతుంది.

ఈ పథకం ప్రకారం ఈ చట్టాన్ని అతిక్రమించినవారికి విధించే శిక్షణలను కఠినతరం చేస్తూ ఒక లక్ష రోపాయలకు తక్కువగాకుండా జరిమానా వించే విధంగా నిబంధనలను సవరించడమైనది.

విచక్షణా రహితంగా ఇసుకను త్రవ్వడం వల్ల భూగర్భజలాల మట్టాలు తగ్గిపోతున్నాయి. కనుక, నీటి పరీవాహక ప్రాంతాల నుండి ఇసుక త్రవ్వడం, రవాణాను నియంత్రించడం జరుగతుంది.

పర్యావరణ పరిరక్షణకు, చెట్లు ఎంతో ముఖ్యం. అట్టి చెట్లను అనుమతి లేకుండా నరకడం నేరం. ఏ గృహ యజమాని అయినా చెట్టు నరకవలసి వస్తే ముందుగా సంబంధిత అధికారి నుండి అనుమతి పొందవలసి ఉంటుంది. వివరాలకోసం గ్రామాలలో గ్రామ కార్యదర్శి, మండలస్థాయిలో యం.ఆర్.ఓ., డివిజన్ స్థాయిలో ఆర్.డి.ఓ. మున్సిపాలిటీ స్థాయిలో మున్సిపల్ కమీషనర్, జిల్లా స్థాయిలో నీటి యాజమాన్య సంస్థ, ప్రాజెక్టు డైరెక్టరు లేక జిల్లా కలెక్టర్‌లను సంప్రదించవచ్చు.



## మొదటి రోజు

## సెషన్ - 4

# వాటర్‌షెడ్ నిర్వచనం, ఉద్దేశ్యాలు, పరిణామక్రమం, చతుర్విధ - జలప్రక్రియ

**శిక్షణ అంశం :**

వాటర్‌షెడ్ నిర్వచనం,ఉద్దేశ్యాలు, పరిణామక్రమం, చతుర్విధ – జలప్రక్రియ

**ఉద్దేశ్యం :**

1. వాటర్‌షెడ్ యొక్క నిర్వచనాన్ని, ఉద్దేశ్యాలను విశదీకరించడం.
2. వాటర్‌షెడ్ పరిణామక్రమాన్ని తెలియజేయడం.
4. చతుర్విధ జల ప్రక్రియపై అవగాహన కల్పించడం.

**సమయం :** 90 ని.లు

**కావలసిన శిక్షణా పరికరాలు :** చార్టు, బోర్డు, మార్కర్లు.

**శిక్షణా పద్ధతి :**

| క్రమ సంఖ్య | శిక్షణాంశం | సమయం | పద్ధతి | కావలసిన వస్తువులు |
|---|---|---|---|---|
| 01. | వాటర్‌షెడ్ కార్యక్రమాల నేపథ్యం,నిర్వచనం, ఉద్దేశ్యాలు | 45ని.లు | పరస్పర చర్చ, | బోర్డు, చార్టులు, మార్కరు ఫ్లాష్ కార్డులు |
| 02. | వాటర్‌షెడ్ పరిణామ క్రమం | 15ని.లు | టైము లైనును ఉపయోగించి–విశ్లేషణ | చార్టు |
| 03. | చతుర్విధ జల ప్రక్రియ | 30ని.వలు | ఫిల్మ్, విశ్లేషణ, పరస్పర చర్చ | చార్టు, బోర్డు, మార్కర్లు సిడి ప్లేయర్ |

**పద్ధతి 1 : వాటర్‌షెడ్ కార్యక్రమాల నేపథ్యం**

ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా 16 శాతం. ప్రపంచం మొత్తం భూగోళంలో భారత భౌగోళిక పరిధి కేవలం 2 శాతమే. దీనివల్ల సహజంగానే భూమిపై సామర్థ్యానికి మించి ఎక్కువ ఒత్తిడి ఏర్పడుతున్నది. వీటిని సరైన విధంగా మల్చినట్లయితే సాగుభూములుగా మార్చవచ్చు. జీవ సంబంధమైన ఒత్తిడుల కారణంగానే ఈ ప్రాంతంగా గరిష్టంగా క్షీణించింది. గత 50 ఏళ్ళలో దేశంలోని హరిత గ్రామాలు, కలప వనరులు గల అటవీ ప్రాంతాలు గరిష్ట స్థాయిలో క్షీణించిపోయాయి. అంతరించిపోయిన ఈ అటవీ ప్రాంతాలను అభివృద్ధి పరిచి జీవావరణంలో సమతూకాన్ని సాధించిడానికి గానూ భారత ప్రభుత్వం 1992 జూలై నెలలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'బంజరు భూముల అభివృద్ధి విభాగాన్ని' ఏర్పాటు చేసింది. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ క్రింద 1992 జూలైలో బీడు భూముల అభివృద్ధి శాఖగా ఉన్న పేరును అనంతరం ఈ విభాగాన్ని పునర్వ్యస్థీకరించి విస్తృత ఆదేశంతో దీని పేరును 'భూ వనరుల విభాగంగా' పేరు మార్చారు.

ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణం 274.85 లక్షల హెక్టార్లు. ఇందులో 115 లక్షల హెక్టార్లు ప్రాంతంలో బంజరు భూములు, సారము తగ్గిన భూములు ఉన్నాయి. నిస్సారవంతమైన భూమిని ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిపరచడానికి సుస్థిరమైన దిగుబడిని సాధించడానికి నిరుపేద ప్రజల జీవనోపాధులను మెరుగుపరచడానికి గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా వాటర్‌షెడ్ పథకం అమలు జరుగుతూ ఉన్నది.

ముందుగా సభ్యులందరికి ఫ్లాష్ కార్డులు ఇచ్చి, వాటర్‌షెడ్ అంటే వారు ఏమనుకుంటున్నారో వ్రాయమని ప్రోత్సహించాలి. ఇక్కడ చదువు రాని వారికి ఫెసిలిటేటర్ సహకరించాలి. వారు వ్రాసిన తరువాత ఆ అంశాలను ఒకరి తరువాత ఒకరిని చదువమని ప్రోత్సహించాలి. వారు చదువుతున్నప్పుడు వచ్చిన అంశాలను బోర్డుపై వ్రాసి ఆ సమాధానాల నుండి వచ్చిన ఉదాహరణకు చెక్ డ్యాం, వర్షపు నీటి నిల్వ, భూమి అభివృద్ధి మొదలైన అంశాలను సూచిస్తూ వాటర్‌షెడ్‌పై ఈ క్రింది నిర్వచనాన్ని వాటర్‌షెడ్ పటం ఉపయోగించి తెలియజేయాలి.

**వాటర్‌షెడ్ నిర్వచనం**


వాటర్‌షెడ్ అంటే తెలుగులో నీటి పరివాహక ప్రాంతం. పడిన వర్షపు నీరు చిన్న చిన్న వాగులు, వంకలతో ఎతయిన ప్రాంతాల నుండి పల్లానికి ప్రవహిస్తూ ఒకే మార్గం ద్వారా బయటికి వెళ్ళే ప్రాంతాన్ని అంతా కలిపి వాటర్‌షెడ్ ప్రాంతం అంటారు.

వాటర్‌షెడ్ అంటే నీటి పరివాహక ప్రాంతం. వర్షం వచ్చినప్పుడు చూసినట్లయితే ఎత్తు ప్రదేశం నుండి వాన నీరు వంకల ద్వారా చిన్న చిన్న వాగుల ద్వారా ప్రవహించి ఒక చోట జమ అవుతుంది. లేదా ఒకే మార్గం ద్వారా ప్రవహించి బయటకు పోతుంది. నీరు ఎక్కడెక్కడి నుండి మొదలై ఒక కుంట / చెరువులోకి చేరుతుంది ఆ ప్రాంతాన్నంతా కలిపి ఆ కుంట / చెరువుకి వాటర్‌షెడ ప్రాంతం అంటాము.

వాటర్‌షెడ్ అనేది ఒకే ప్రాంతం కాబట్టి వాటర్‌షెడ్‌కు సరిహద్దు ఉండాలి. ఈ సరిహద్దే ఎత్తయిన ప్రాంతం. వర్షం వచ్చినప్పుడు మనం తీసుకున్న వాగు / కుంట / చెరువుకి నీరు జమ అవ్వడానికి మొదలయ్యే ప్రాంతమే సరిహద్దు ప్రాంతం. ప్రతి వాటర్‌షెడ్ ప్రాంతం నుంచి నీరు బయటకు పోవటానికి ఒకే మార్గం ఉంటుంది. గ్రామంలో ఒక చెరువు తీసుకుంటే ఆ చెరువుకు వచ్చి చేరే నీరు ప్రవహించచేపాంతాన్ని ఆ చెరువుకు సంబంధించిన వాటర్‌షెడ్ అవుతుంది. మనం తీసుకున్న వాగు / కుంట / చెరువు వాటర్‌షెడ్ సరిహద్దులు మారుతుంటాయి. అదేవిధంగా వాటర్‌షెడ్ చాలా చిన్నగా (కొన్ని ఎకరాలు) ఉండవచ్చు. లేదా చాలా పెద్దగా (వేల లక్షల ఎకరాలు) ఉండవచ్చు.

అసలు వాటర్‌షెడ్ అభివృద్ధి ఎందుకు అవసరం? అని విశ్లేషించాలి. గ్రామంలో నివసిస్తున్న ప్రజల జీవన విధానాలు, పంటలు, భూమి దాని పరిస్థితి, నీటి తీరువ, వాగులు – వంకలు, వృక్ష సంపద మొదలైన అంశాల గురించి కూలంకుషంగా చర్చించాలి.

**చార్టు : వాటర్‌షెడ్ పై చార్టు.**



**వాటర్‌షెడ్ ప్రాంతాన్ని గుర్తించడం.**

,,^Ou:Kb^^ 'IGHe=y}

❖ సభ్యులకు వాటర్‌షెడ్ బొమ్మను చూపి ఫెసిలిటేటర్ కింది ప్రశ్నలను అడగాలి.

❖ గ్రామంలో ఎత్తైన ప్రదేశంలో దిగువ ప్రాంతంలో ఎటువంటి భూములు ఉన్నాయి.

❖ వాటర్‌షెడ్ ప్రాంతాన్ని ఏవిధంగా గుర్తిస్తారు.

<-í•'j•M,,<Ee>Ce+U_y#i,,ºaH•ISHUkq•OOk=¶•TkH•K,,»kB°y.

1. ఎత్తైన ప్రాంతాలలో రాళ్ళ భూములు, ఏటవాలు భూములు, బీడు భూములు
2. దిగువ ప్రాంతాలలో నల్ల భూములు, పంటలు ఎక్కువగా ఉండే భూములు సభ్యుల సమాధానాల నుండి భూములు అలా ఎందుకు వున్నాయి అన్న కారణాన్ని ఫెసిలిటేటర్ వివరిస్తూ వాటర్‌షెడ్ ప్రాంతాన్ని కింద తెలిపిన విధంగా గుర్తించవచ్చు అని తెలియజేయాలి.

'HC+M_J+•OHxQ®°iUK3NO

❖ వర్షపు నీటికి ఎత్తైన ప్రదేశంలో ఉన్న సారవంతమైన మట్టి అంతా కొట్టుకు వచ్చి పల్లపు ప్రాంతాలకు చేరుతుంది.

- ❖ వాన చినుకుపడ్డ చోటు నుంచి చినుకులన్నీ కలిపి నీరు పారడం మొదలు కాగానే నేలకోత ఎక్కువ అవుతుంది. దానిని అపాలంటే నీటి చుక్క పడ్డ చోటునుండే దాని వేగాన్ని అదుపు చేయాలి. అలా చేయడం వలన భూమి కోత ఆగి భూసారం నిలుస్తుంది. ప్రతి నీటి చుకచక్క సద్వినియోగమవుతుంది.
- ❖ పారే నీరుకు ఎక్కడెక్కడి నుంచి నీరు వచ్చి చేరుతుందో ఆ ప్రాంతమంతా వాటర్‌షెడ్‌గా గుర్తించాలి.
- ❖ వాటర్‌షెడ్ కార్యక్రమం కోసం సుమారు 500 హెక్టార్లు (1250) ఎకరాల విస్తీర్ణం గల వాటర్‌షెడ్ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నారు.

## వాటర్‌షెడ్ పథకం ఎందుకు?

సభ్యులను వాటర్‌షెడ్ పథకం ఆవశ్యకత ఏమిటని ఫెసిలిటేటర్ అడిగి తెలుసుకోవాలి. సభ్యులు చెప్పిన కారణాలను తన సమాధానాలను జతపరచి కింది విధంగా తెలియజేయాలి.

**వాటర్‌షెడ్ పథకం ఆవశ్యకత**

మనుషుల్లో రెండు వర్గాలు (పేద, ధనిక) భూముల్లో కూడ పేద భూములు (ఎత్తు ప్రాంతాలలో) ధనిక భూములు (దిగువ ప్రాంతాలలో)గా ఉన్నాయి. పేద భూములు సామాన్యంగా పేదలకే చెంది ఉంటాయి. ఈ భూములను అభివృద్ధి చేయడానికి వాటర్‌షెడ్ పథకం వచ్చింది.

## వాటర్‌షెడ్ కార్యక్రమ ఉద్దేశ్యాలు

ఫెసిలిటేటర్ సభ్యులను వాటర్‌షెడ్ కార్యక్రమ ఉద్దేశ్యాలు ఏమై వుంటాయి అని ప్రశ్నించాలి. వారి సమాధానాల ఆధారంగా వాటర్‌షెడ్ కార్యక్రమ ఉద్దేశ్యాలను కింది విధంగా తెలియజేయాలి.

- ❖ నేల, నీరు, వృక్ష సంపదల సక్రమ వినియోగం
- ❖ పేదల ప్రస్తుత జీవనోపాధులను మెరుగుపర్చుకోవటం, కొత్త జీవనోపాధి అవకాశాలను సృష్టించడం.
- ❖ పేదల వ్యక్తిగత భూములు, పశువులు, పండ్ల తోటలు, చేపలు వంటి వాటిలో ఉత్పాదకత పెంపోందించడం.
- ❖ స్థానిక, సాంప్రదాయ విజ్ఞానానికి ప్రోత్సాహం
- ❖ పనులు, ఆస్తుల నిర్వహణ, మరమ్మత్తులకు ప్రజలే పూర్తి బాధ్యత వహించడం.
- ❖ భూమి, నీటి వనరుల అభివృద్ధి లాభాలను ప్రాధాన్యతల పరంగా పంపిణీ చేయడం.
- ❖ తమ సమస్యలు తాము తీర్చుకోవడంలో ప్రజల సామర్థ్యాలను పెంచడం.

**శిక్షకులకు సూచనలు :**

- ❖ వాటర్‌షెడ్ నిర్వచనాన్ని, కార్యక్రమాలను పూర్తిగా అవగతం చేసుకొని వుండాలి.
- ❖ వాటర్‌షెడ్ చిత్ర పటం ద్వారా వివరిస్తూ పథక అమలులో పేదలకు, పేద భూములకు ప్రాధాన్యత కల్పించాలని వత్తి చెప్పాలి.

**పద్ధతి - 2 : వాటర్‌షెడ్ పరిణామ క్రమం**

- భూసార పరిరక్షణ, వాన నీటి సంరక్షణ చర్యలు మరియు పంటల విధానంలో మార్పు తేవడం లక్ష్యంగా రాష్ట్రంలో వాటర్‌షెడ్ అభివృద్ధి పథకాలు అమలు జరుగుతున్నాయి.
- ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలనకై బీడు భూములను అభివృద్ధి చేసి సుస్థిరమైన మార్గాలను అన్వేషించడం. ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం.
- బీడు, బంజరు భూముల అభివృద్ధి, చెట్ల పెంపకం, భూసార పరిరక్షణ, ఉద్యాన వనాల పెంపకం, సామాజిక వనాల అభివృద్ధి వంటి పనులను వాటర్‌షెడ్ ద్వారా ప్రోత్సహించటం జరుగుతుంది.
- ఆంధ్రప్రదేశ్‌లో 19 జిల్లాలలో "సమగ్ర బీడు భూముల అభివృద్ధి పథకం" (ఐ.డబ్ల్యు.డి.పి.,) 11 జిల్లాలలో "కరువు పీడిత ప్రాంతాల అభివృద్ధి పథకం" (డి.పి.ఎ.పి.), అనంతపురం జిల్లాల్లో "ఎడారి ప్రాంతాల అభివృద్ధి పథకం" (డి.డి.పి.) అమలు జరుగుతూ ఉన్నాయి. ఈ పథకాలు 2004-05 రాష్ట్ర ప్రభుత్వ హరియాలీ మార్గదర్శక సూత్రాల ద్వారా గ్రామ పంచాయితీలో అమలు చేస్తూ ఉన్నాయి.
- డి.ఎఫ్.ఐ.డి. సహకారంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జీవనోపాధుల పథకం అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్, నల్గొండ, ప్రకాశం జిల్లాల్లో అమలు జరుగుతున్నది.

వాటర్‌షెడ్ కార్యక్రమాలు భారతదేశంలో 30 ఏళ్ళుగా (1972) దుర్భిక్ష ప్రాంతాలలో (డ్రవుట్ ప్రోన్ ఏరియాలో) నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలు మొదటిలో ప్రభుత్వ పరంగా చేపట్టడము వలన రైతుల భాగస్వామ్యము లేకుండా పోయింది. దీని వలన కొన్ని అనర్థాలు జరిగినాయి. ముఖ్యముగా పనుల నాణ్యత, రైతులు కోరిన విధంగా పనులు చేయడము మొదలైన విషయాలలో లోటు కనిపించినది. పూర్తి చేసిన నిరుపయోగమైనాయి. ఇది గమనించి కేంద్రప్రభుత్వము 1994-95లో రైతులే ఈ పనులు చేసే విధంగా పనిచేసే సభ్యులు వగైరా) నిధులు, వాటర్‌షెడ్ సెలక్షను, అకౌంట్లు, నిధులు ఖర్చు చేసే విధానాలు మొదలైనవి జరుగుతున్నాయి. 1994లో ఒక వినూత్న ప్రక్రియను రూపకల్పన చేశారు. దాని పేరు చతుర్విధ జలప్రక్రియ.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలనిచ్చే చతుర్విధ జల ప్రక్రియ ద్వారా వాటర్‌షెడ్ రైతులందరూ లాభం పొందుతారు. 2001లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జీవనోపాధుల పథకం 5 జిల్లాలలో అమలు జరుపబడింది. ఈ పథకం ద్వారా వినూత్నమైన పద్ధతుల ద్వారా సహజవనరుల యాజమాన్యం, వ్యవసాయ పశు ఉత్పాదకత పెంపుదల, జీవనోపాధుల కల్పనలలో కొత్త విధానాల ద్వారా పేదలకు, మహిళలకు ఉపయోగపడే పద్ధతులను అవలంబించడం జరిగింది. ఈ పథకంలో ప్రవేశపెట్టబడిన పద్ధతులను 2003లో అమలులోనికి వచ్చిన హరియాలీ మార్గదర్శక సూత్రాలలో పొందుపరచడం జరిగింది. హరియాలీ మార్గదర్శక సూత్రాలు గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం, రైతులు, కూలీలు, సమిష్టిగా వాటర్‌షెడ్‌పథకాన్ని అమలు పరుచుకొనేవిధంగా రూపొందించబడింది.

**చార్టు : వాటర్‌షెడ్ పరిణామ క్రమం**

| | | |
|---|---|---|
| **1972** | **–** | **ప్రభుత్వ శాఖల ద్వారా వాటర్‌షెడ్ అమలుకు శ్రీకారం** |
| **1995** | **–** | **వాటర్‌షెడ్ పథకం మార్గదర్శక సూత్రాలు** |
| **2001** | **–** | **సవరించిన మార్గదర్శక సూత్రాలు** |
| **1999** | **–** | **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జీవనోపాధుల పథకం** |
| **2003** | **–** | **హరియాలీ మార్గదర్శక సూత్రాలు** |

**పద్ధతి – 3 : చతుర్విధ జల ప్రక్రియ**

– =1ÕÕ°Qk, ¦I..□aK3||,,IOzJOÕ°..XxDyHOkJO§•M,6OqxB⊣} [~ÿ‡•e.

చతుర్విధ జల ప్రక్రియలో నాలుగు రకాలను విశ్లేషించాలి. రీడింగ్ మెటీరియల్‌ను చదువమని చెప్పి, ఫిల్మ్‌లోని అంశాలను విశ్లేషించాలి. ఇక్కడ ముఖ్యంగా తక్కువ ఖర్చుతో ఎక్కువగా ఉపయోగపడే పనులు చేసుకోవాలన్న అంశాన్ని, అవసరము ఉన్న పనులు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలన్న విషయాన్ని అవగాహన చేయాలి.

ఈ ప్రక్రియలో ఉండే చతుర్విధ జలాలు: వర్షపు నీరు, నేలలోని తేమ, భూగర్భ నీరు, ఉపరితల నీరు.

ఈ మార్గదర్శక సూత్రాలలో పొందుపర్చిన జల విస్తరణ పనుల వల్ల భూగర్భ జలం 10 రెట్లు రీచార్జ్ అవుతుంది. పడిన వర్షంలో అత్యదిక శాతం భూమిలోనికి పంపుట ద్వారా, సాగు నీటికి, త్రాగునీటికి కొరత ఏర్పడదు. అందుకు ఈ క్రింది సూచించిన పనులు తోడ్పడుతాయి.

- ప్రతి వాటర్‌షెడ్ లో కనీసం 35 చిన్న ఊటకుంటల నిర్మాణము
- సిమెంటు చెక్‌డ్యాంలకు బదులు, ఉపవంకలలో మట్టికట్టల ఏర్పాటు
- గల్లీ ప్రాంతాలలో ఇంకుడు గుంతలు
- గల్లీ ఆరంభ ప్రాంతంలో విధిగా కుంట నిర్మాణం
- వరుస సమతల కందకాలు త్రవ్వకం
- నేలబారు పంటల సాగుతో, ఎండాకాలంలో కూడా భూమిని కప్పియుంచి తేమను కాపాడుటకు చర్యలు.
- వ్యవసాయేతర భూములలో, చేలగట్ల మీద చెట్ల పెంపకము
- ఎండిపోయిన దిగుడు బావులన్నిటికీ వర్షపు నీరు ప్రవేశించే కట్టడం
- నీటిని ఎక్కువగా వినియోగించే వరి మొదలగు పంటలకు బదులు ఆరుతడి పంటలు సాగు చేయుట ద్వారా, నీటిని మదుపుగా వాడటం.

# మొదటి రోజు
## సెషన్ - 5
## హరియాలీ మార్గదర్శక సూత్రాలు- సంస్థాగత ఏర్పాట్లు - నిధుల కేటాయింపు

**శిక్షణాంశము** : హరియాలీ మార్గదర్శక సూత్రాలు– సంస్థాగత ఏర్పాట్లు – నిధుల కేటాయింపు

**ఉద్దేశ్యము** :
1. హరియాలీ మార్గదర్శక సూత్రాలపై అవగాహన ఏర్పడుతుంది.
2. వాటర్‌షెడ్ నిర్వహణలో సంస్థాగత ఏర్పాట్లపై అవగాహన ఏర్పడుతుంది.
3. శిక్షణ పొందేవారు నిధుల కేటాయింపు గురించిన అంశాలను తెలుసుకొనగలుగుతారు.

**సమయం** : 60 ని.లు

**శిక్షణకు కావలసిన పరికరాలు** : చార్టులు, బోర్డు, మార్కర్లు

**శిక్షణా పద్ధతి** :

| వ.సం. | శిక్షణాంశము | సమయం | పద్ధతి | కావలసిన పరికరములు |
|---|---|---|---|---|
| 1. | హరియాలీ మార్గదర్శక సూత్రాలు | 30 ని.లు | విశ్లేషణ, చర్చ | చార్టులు, బోర్డు, మార్కర్లు |
| 2. | వాటర్‌షెడ్ అమలులో వ్యవస్థీకృత ఏర్పాట్లు | 15 ని.లు | విశ్లేషణ, చర్చ | చార్టులు, బోర్డు, మార్కర్లు |
| 3. | నిధుల కేటాయింపు | 15 ని.లు | విశ్లేషణ, చర్చ | చార్టులు, బోర్డు, మార్కర్లు |

**పద్ధతి 1 :పెద్ద గ్రూపు చర్చ:**

శిక్షకులు ఇంతవరకు జరిగిన సెషన్‌లలో వాటర్‌షెడ్ గురించి, పరిణామక్రమం గురించి తెలుసుకున్నాంకదా అని ఇప్పుడు హరియాలీ మార్గదర్శక సూత్రాల గురించి చర్చించుకుందాం అని పెద్ద గ్రూపు చర్చ ప్రారంభించాలి. చర్చలో ఈ క్రింది విషయాలు అవగాహన జరిగేలాగా ప్రశ్నోత్తరాల క్రమంలో చర్చ నడపాలి.

**హరియాలీ మార్గదర్శక సూత్రాలు(2003) :**

హరియాలీ మార్గదర్శక సూత్రాలు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జీవనోపాధుల పథకం అనుభవాల విస్తృత నేపథ్యంలో వాటర్‌షెడ్ నేపథ్యంలో వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమానికి ఈ మార్గదర్శ సూత్రాలు రూపొందాయి. అనువైన వ్యవస్థాగత ఏర్పాట్లు, నిధుల కేటాయింపు, సామర్థ్యం పెంపుదల వ్యూహాలు, ప్రాజెక్టు యాజమాన్య చక్రాలను ఈ ప్రక్రియల మార్గదర్శక సూత్రాలు నిర్దేశించాయి. వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమం చట్రంలోకి జెండర్, సమానత, జీవనోపాధుల అంశాలను ఈ ప్రతిపాదిత ప్రక్రియలు సమగ్రపరిచాయి. ఈ మార్గదర్శక సూత్రాల ద్వారా గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం,వినియోగదారులు (రైతులు) భాగస్వామ్యంతో వాటర్‌షెడ్ అమలును చేపడుతుంది.

**చార్టు : హరియాలీ లక్ష్యాలు :**

- ❖ ప్రతినీటి బొట్టును భూమిలోకి ఇంకింపచేసి సాగు నీరు, మొక్కల పెంపకం, పండ్ల తోటల పెంపకం, పూలతోటలు, గడ్డి పెంపకం, చేపల పెంపకం మొదలైన వాటి ద్వారా గ్రామ ప్రజల ఆదాయం వృద్ధి పొందడం మరియు త్రాగునీటి సరఫరా
- ❖ వాటర్‌షెడ్ పనుల ద్వారా సహజ వనరుల అభివృద్ధి చెందడం, గ్రామ పంచాయితీ ఆదాయం వృద్ధి చెందడం.
- ❖ ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన, ప్రజలను చైతన్యపరుచుట, మానవ ఆర్థిక వనరులు పెంపొందింపచేయడం.
- ❖ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడం
- ❖ ప్రజలను చైతన్య పరచడం, ఆస్తుల నిర్వహణకు మరియు సహజ వనరుల యాజమాన్యానికి ప్రోత్సహించడం.
- ❖ తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొనడం, సంస్థాగత ఏర్పాట్లు, స్థానిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొనడం.

వాటర్‌షెడ్ కార్యక్రమం అమలుకు ఆధారమైన ప్రకృతి వనరులు, వాటిపై ఆధారపడిన ప్రజలకు గల సంబంధాన్ని అర్థం చేసుకుంటూ వాటి నిర్వహణలోని వివిధ గ్రామ స్థాయి బృందాలను ఏర్పాటు చేసుకొనటం. అనగా స్వయం సహాయక బృందాలు, వినియోగదారుల (రైతుల) బృందాలు, కూలీ బృందాలు ఏర్పాటు చేసుకొనుట. వారి విధులు, బాధ్యతలను తెలియ చేయటం. ఈ మార్గదర్శక సూత్రాలలో ముఖ్య అంశాలు ఈక్రింది విధంగా వివరించాలి. ఇంతకు ముందు సెషన్‌లో వివరించిన వాటర్‌షెడ్ నిర్వచనాన్ని గుర్తుచేయాలి.

**చార్టు :హరియాలీ మార్గదర్శక సూత్రాలలో ముఖ్య అంశాలు**

- సంస్థాగత ఏర్పాట్లు, బృందాల ఏర్పాటు వారి బాధ్యతలు
- ప్రణాళికల తయారీ, అమలు
- సామర్థ్యాల పెంపుదల
- కార్యాచరణ ప్రణాళికల అమలు, పర్యవేక్షణ
- ఆస్తులు సృష్టించబడటం, వనరులు అభివృద్ధి చెందటం
- ఉత్పాదకత పెంపుదల, జీవనోపాధుల అభివృద్ధి
- ప్రకృతి వనరులను స్వతంత్రంగా నిర్వహించడం,
- స్త్రీ, పురుష సమానత్వ సాధన, మహిళలకు పేదలకు ప్రాధాన్యత
- ఉమ్మడి వనరుల అభివృద్ధి

టోపో షీటును ఉపయోగించి వర్షపు నీరు గుట్టలపైనుండి వాగులు, వంకలు ద్వారా వృధాగా పోతున్న ప్రాంతాన్ని గుర్తించి వాటర్‌షెడ్ కార్యక్రమాలు అమలు పరుస్తారని తెలియపర్చాలి. తీవ్ర త్రాగునీటి కొరత భూగర్భజలాల అధిక వినియోగం ఉన్న గ్రామాలకు ముందు ప్రాధాన్యతనిస్తారు. ప్రాజెక్టు ఫెసిలిటేటింగు ఏజన్సీ గ్రామ పంచాయితీకి మధ్య ఒక ఒప్పందం జరగడం ద్వారా సాంకేతిక సహకారం అందిస్తుంది. దీనికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహకరిస్తుంది. గ్రామస్థాయిలో ప్రాజెక్టు అమలు సంస్థగా గ్రామ పంచాయితీ ఉంటుంది.


ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రాజెక్టు ఫెసిలిటేషన్ ఏజన్సీ అనేక అవగాహన కార్యక్రమాలు, ప్రచారాలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాలలో ఉద్దేశ్యాలు, అంతిమ ఫలితాలు, చేపట్టడానికి అవకాశాలు గల పనులు, వ్యవస్థాగత ఏర్పాట్లు, ప్రణాళిక తయారీ, అమలు ప్రక్రియలు, వివిధ సంస్థల బాద్యతలు వంటివి ప్రజలతో పంచుకుంటారు. ఈ ప్రక్రియలో ప్రధానంగా మహిళలు, కూలీలు, పేద కుటుంబాలను ప్రాజెక్టు ఫెసిలిటేషన్ ఏజన్సీ లక్ష్యంగా చేసుకోవాలి. పేదలకు చెందిన ఆస్తుల (భూమి, నీటి వనరులు, పశువులు, పచ్చదనం) అభివృద్ధికి ప్రాధాన్యత, కూలీల బృందాల ద్వారా పనుల అమలు, ఉమ్మడి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత, గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం, వినియోగదారుల బృందం, స్వయం సహాయక బృందం, కూలీల బృందం వంటి పథకాలలో రాజీ లేని సూత్రాలపై దృష్టి కేంద్రీకరించాలి.

**పద్ధతి 2 :**

**వాటర్‌షెడ్ అమలులో సంస్థాగత, వ్యవస్థీకృత ఏర్పాట్లు :** శిక్షకులు వాటర్‌షెడ్ పరిణామ క్రమాన్ని గుర్తుచేసి హరియాలి మార్గదర్శక సూత్రాలు అమలులోకి వచ్చిన తరువాత ఈ క్రింది విధంగా వ్యవస్థీకృత ఏర్పాట్లు జరిగినట్లుగా విశ్లేషణ జరపాలి.

**చార్టు :**

## వాటర్‌షెడ్ కార్యక్రమం అమలులో వ్యవస్థీకృత ఏర్పాట్లు



**పద్ధతి 3 :** నిధుల కేటాయింపు


వాటర్‌షెడ్ అమలు కొరకు నిధుల పంపిణీలో విధివిధానాలను చర్చింపచేయాలి. ప్రణాళికలు రూపొందించుకొన్న తరువాత ఈ క్రింది విధంగా నిధుల పంపిణీ ప్రాజెక్టు యాజమాన్య చక్రంలో సూచించిన విధంగా విధులు నిర్వర్తించిన తరువాత వార్షిక ప్రణాళిక ఆధారంగా పంపిణీ చేయబడతాయని తెలియజేయాలి.

**చార్టు :**

## వివిధ పనులకు నిధుల కేటాయింపు


| అంశం/పద్దు | వివరాలు | నిధులు ఎవరినుంచి ఎవరికి | ఎంత శాతం | మొత్తం (రూ.ల) |
|---|---|---|---|---|
| పరిపాలన (10%) | 1. జిల్లా నీటి యాజమాన్య సంస్థ | ప్రాజెక్టు నిధుల నుంచి జిల్లా నీటి | 3.50% | 1.05 |
| | 2. ప్రాజెక్టు సమన్వయ సంస్థ (పి.ఎఫ్.ఎ.) | జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుంచి ప్రాజెక్టు సమన్వయ సంస్థకు | 4.00% | 1.20 |
| | 3.ప్రాజెక్టు అమలు సంస్థ/ గ్రామ పంచాయితీ | జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుంచి గ్రామ పంచాయితీకి | 2.50% | 0.75 |
| సామర్థ్య పెంపుదల (5%) | 1.జిల్లా నీటి యాజమాన్య సంస్థ (సిబ్బంది శిక్షణ కోసం) | జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుంచి జిల్లా వనరుల కేంద్రానికి | 0.50% | 0.15 |
| | 2. ప్రాజెక్టు సమన్వయ సంస్థ (పి.ఎఫ్.ఎ.) | జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుంచి ప్రాజెక్టు సమన్వయ సంస్థకు | 1.50% | 0.45 |
| | 3. గ్రామ పంచాయితీ – గ్రామ సంఘం | జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుంచి గ్రామ పంచాయితీ ద్వారా ప్రాంతీయ వనరుల కేంద్రానికి | 3.00% | 0.90 |
| ప్రకృతి వనరుల యాజమాన్యం (60%) | 1. గ్రామ పంచాయితీ నుంచి గ్రామపంచాయితీకి | జిల్లా నీటి యాజమాన్య సంస్థ | 60.00% | 18.00 |
| ఉత్పాదకత పెంపుదల (15%) | 1. గ్రామ పంచాయితీ (మౌలిక సదుపాయాలు, అనుసరించ దగిన పద్ధతులు) | జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుంచి గ్రామ పంచాయితీకి | 3.35% | 1.00 |
| | 2. గ్రామ సంఘం – రివాల్వింగ్ ఫండ్ | జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుంచి గ్రామ పంచాయితీ ద్వారా గ్రామ సంఘానికి | 11.65% | 3.50 |
| జీవనోపాధులు (10%) | 1. గ్రామ సంఘం రివాల్వింగ్ ఫండ్ | జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుంచి గ్రామ పంచాయితీ ద్వారా గ్రామ సంఘానికి | 7.50% | 2.25 |
| | 2. గ్రామ సంఘం – ఫెసిలిటేషన్ | జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుంచి పంచాయితీ ద్వారా సంబంధిత ఖర్చులకు | 2.50% | 0.75 |
| | | **మొత్తం** | **100%** | **30.00** |

**చార్టు : వివిధ పనులకు నిధుల కేటాయింపు, పంపిణీ**



శిక్షకులు నిధుల పంపిణీ గురించి విశ్లేషించిన తరువాత, అవి ఏఏ అంశాలకు ప్రణాళికల ఆధారంగా విడుదల చేయబడుతాయో క్రింది చార్టును ఉపయోగించి చర్చింప చేయాలి

**చార్టు : వాటర్‌షెడ్ పథకంలో కేటాయింపులు**




**శిక్షకులకు సూచనలు :**

1. వ్యవస్థీకృత ఏర్పాట్లపై అవగాహన వచ్చేలాగా చర్చింపచేయాలి. ఈ సెషను వాటర్‌షెడ్ అమలులో వారి వారి పాత్రలను గుర్తించటానికి దోహదపడుతుంది.
2. నిధుల పంపిణీ చార్టు చూపించి విశ్లేషించేటప్పుడు ప్రణాళికల ఆధారంగా నిధులు విడుదల అవుతాయని అవగాహన చేయాలి. బోర్డును ఉపయోగించి కూడా నిధుల పంపిణీ గురించి విశ్లేషింప చేయవచ్చును. ఈ సెషన్ పూర్తి అయ్యే సరికి శిక్షణ పొందే వారికి నిధుల పంపిణీపై పూర్తి అవగాహన ఉండాలి.

# మొదటి రోజు
# సెషన్ - 6
# వాటర్‌షెడ్ పథకం అమలులో గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం, వినియోగదారులు(రైతుల) బృందం కూలి బృందాల పాత్ర - సమన్వయంపై విశ్లేషణ

**శిక్షణ అంశము :**

వాటర్‌షెడ్ పథకం అమలులో గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం, రైతు సంఘం, కూలి సంఘాల పాత్ర – సమన్వయంపై విశ్లేషణ.

**ఉద్దేశ్యం :**

1. వాటర్‌షెడ్ పథకంలో ప్రాథమిక అవసరాలు కల్గిన గ్రామ పంచాయితీ తన బాధ్యతలను గుర్తించగలుగుతుంది.
2. గ్రామ సంఘం తన బాధ్యతలను అవగాహన చేసుకొనేటట్లు చేయడం.
3. సమన్వయంతో వాటర్‌షెడ్ పథకాన్ని అమలు పరచడం పై అవగాహన కల్పించడం.

**సమయం :** 75 ని.లు

**కావలసిన శిక్షణా పరికరాలు :** చార్టు, బోర్డు, మార్కర్లు.

**శిక్షణా పద్ధతి :**

| క్రమ సంఖ్య | శిక్షణాంశం | సమయం | పద్ధతి | కావలసిన వస్తువులు |
|---|---|---|---|---|
| 01. | గ్రామ పంచాయితీ బాధ్యతలను విధులను విశ్లేషించడం<br>గ్రామ సంఘం, బాధ్యతలను విధులను విశ్లేషించడం.<br>వినియోగదారుల సంఘం, కూలీ సంఘాల బాధ్యతలను విధులను విశ్లేషించడం. | 60ని.లు | గ్రూపు చర్చ | చార్టులు, మార్కర్లు రీడింగ్ మెటీరియల్ |
| 02. | రికార్డుల నిర్వహణ, పర్యవేక్షణ | | | |
| 03. | సమన్వయంతో వాటర్‌షెడ్ పథకాన్ని అమలు పరచడం | 15ని.లు | ఆట, విశ్లేషణ | బోర్డు, మార్కర్లు |

**పద్ధతి – 1 : గ్రామ పంచాయితీ బాధ్యతలను – పాత్రలను విశ్లేషించుట.**

**గ్రూపు చర్చ:**

- శిక్షకుడు శిక్షణ పొందే వారిని ఉద్దేశించి ఇప్పటి వరకూ వాటర్‌షెడ్ అభివృద్ధి పథకం గురించి ఏమేమి విషయాలు అవగాహన చేసుకున్నాం అని ప్రశ్నించి సమాచారాన్ని రాబట్టాలి.
- తరువాత వాటర్‌షెడ్ అమలు సమర్థవంతంగా నిర్వహించాలంటే గ్రామ స్థాయి సంస్తల బాధ్యతలు, విధులు గురించి మనందరికి అవగాహన ఉండాలి అని తెలియపరచాలి. మార్గదర్శక సూత్రాలలో సూచించిన విధంగా గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం వినియోగదారుల సంఘం, కూలీ సంఘాల బాధ్యతలు గురించి చర్చించుకుందాం అని తెలియపరిచి ఈ క్రింది విధంగా గ్రూపులు చేయాలి.
- ఇష్టమైన చెట్టు / పేర్లు చెప్పమని మూడు పేర్లు తీసుకొని అవి బోర్డుపై వ్రాసి ఒక్కొక్కరిని ఆపేరు చెప్పమనాలి.

  ఉదా : 1. మామిడి, 2. అరటి, 3 బత్తాయి.
- ఈ విధంగా మూడు పేర్లు వరుసగా చెప్పమని గ్రూపులు చేసి రీడింగ్ మెటీరియల్‌ను ఉపయోగించి చర్చించమనాలి.
- చర్చించిన తరువాత గ్రూపు సభ్యులలో ఒక్కొక్కరిని, ఒక్కొక్క విధిని గుర్తుంచుకొనమనాలి. ఆ విధంగా అందరూ గుర్తుపెట్టుకొనిన తర్వాత శిక్షకులు వారిని కలసి కూర్చోమనాలి.
- శిక్షకులు వారిని వరుసగా అనగా మొదట గ్రామ పంచాయితీ విధులు – బాధ్యతలను గ్రూపు సభ్యుల ఒక్కొక్కరిని ఒక్కొక్క విధి, బాధ్యతను తెలియజేయమని చెప్పాలి.
- ఆవిధంగానే రెండవ గ్రూపు సభ్యులను గ్రామ సంఘం విధి, బాధ్యతలను చెప్పమనాలి.
- మూడవ గ్రూపు సభ్యులను వినియోగదారుల, కూలి సంఘాల విధులు, బాధ్యతలను తెలియజేయమని విశదీకరించాలి.
- అన్ని చెప్పిన తర్వాత చెప్పని వాటిని విశ్లేషించి ముఖ్యమైన, సమన్వయంతో చేయాల్సిన విధులు బాధ్యతలను చర్చింపచేయాలి. చార్టులను ఉపయోగించాలి.
- విధులు, బాధ్యతలలో ముఖ్యమైన విషయాలైన వినియోగదారుల సంఘం ఏర్పాటు, సహజ వనరుల యాజమాన్యపు ప్రణాళికలు, పనులు వారికి అప్పచెప్పడం, గ్రామ సభలో మరియు నెలవారి సమీక్షా సమావేశాలలో వాటర్‌షెడ్ అమలు గురించిన అంశాలను అందరూ చర్చించడం, మహిళలకు, వెనుకబడిన తరగతుల వారికి ప్రాధాన్యత ఇవ్వడం, అందరూ పాల్గొనేలా చూడడం వంటి విషయాలపై చర్చ చేయించాలి. వారి వారి బాధ్యతలు తెలుసుకునేలాగా సమాయత్తం చేయాలి. వార్షిక ప్రణాళికల తయారీ, వాటర్‌షెడ్ అమలుపై తప్పక నెలవారి సమావేశాలు నిర్వర్తించి అమలును సమర్థవంతంగా నిర్వర్తించేలాగా చైతన్య పరచాలి.
- వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ టీం (డబ్ల్యుడిటి) గురించి వివరించి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ గురించి, వాటర్‌షెడ్ అమలులో ఈ సంస్థ పాత్రను గురించి విశ్లేషించాలి.

చార్టు :

**వాటర్‌షెడ్ అమలులో గ్రామ పంచాయితీ బాధ్యతలు :**

- ప్రాజెక్టు ఫెసిలిటేషన్ ఏజెన్సీని ఎంపిక చేసి ఒప్పంద పత్రం రాసుకోవడం.
- ప్రాజెక్టు ఫెసిలిటేషన్ ఏజెన్సీతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం.
- స్వయం సహాయక సంఘాలు , గ్రామ సంఘాలు (అప్పటికి ఏర్పడకపోతే), వినియోగదారుల బృందాలు, కూలి బృందాల ఏర్పటుకి సహకరించటం.
- అయిదు సంవత్సరాల సమగ్ర ప్రణాళిక, వార్షిక కార్యాచరణ ప్రణాళికల తయారీలో ప్రాజెక్టు ఫెసిలిటేషన్ ఏజెన్సీకి మద్ధతు.
- కార్యాచరణ ప్రణాళికలకు గ్రామ సభ ఆమోదం తీసుకోవటం. ప్రతి మూడు నెలలకు గ్రామ సభ నిర్వహించి ప్రగతిని నివేదించి, జరిగిన ఖర్చుకి ఆమోదం పొందటం.
- ప్రాజెక్టు ఫెసిలిటేషన్ ఏజెన్సీ / డబ్ల్యు.డి.టి. సహాయంతో కార్యక్రమ పర్యవేక్షణ
- ప్రాజెక్టు యాజమాన్యానికి సంబంధించిన అంశాలలో ప్రాజెక్టు ఫెసిలిటేషన్ ఏజెన్సీ, డి.డబ్ల్యు.ఎం.ఏ. తో సంబంధాలు కలిగి ఉండటం.
- డి.డబ్ల్యు.ఎం.ఏ. నుంచి అందే ప్రాజెక్టు నిధులకు, వినియోగదారుల బృందాల నుంచి అందే వాటర్‌షెడ్ అభివృద్ధి నిధి కోసం వేరుగా బ్యాంకు ఖాతాలు తెరిచి నిధుల జమ, విడుదల చేయడం.
- సహజ వనరుల అభివృద్ధి పద్దుకు సంబంధించి డబ్బులు సంబంధిత కూలీ బృందాలకు అందేలా చూడటం, కూలీ బృందాలకు వారం, వారం చెల్లింపులు జరిగేలా చూడటం.
- ఉమ్మడి ప్రయోజనాల నిధి (సి.ఐ.ఎఫ్.) పద్ధతిలో ఉత్పాదకత పెంపుదల, జీవనోపాధుల అభివృద్ధి, సామర్థ్యం పెంపుదల కోసం గ్రామ సంఘానికి నిధులు విడుదల చేయటం.
- ఇస్తుల నిర్వహణకు సంబంధించి గ్రామ సంఘానికి నిధులు విడుదల చేయటం.
- డి.డబ్ల్యు.ఎం.ఏ. సిఫారసు మేరకు రికార్డులు, జమా ఖర్చు పుస్తకాల నిర్వహణ
- ఆస్తుల నిర్వహయ, వాటర్‌షెడ్ అభివృద్ధి నిధి యాజమాన్యం, ఉమ్మడి వనరులలో సృష్టించిన ఆస్తులపై వినియోగదారుల హక్కుల కేటాయింపు వంటి వాటికి సంబంధించి విధి విధానాల నియమాలు రూపొందించటం.

**చార్టు : వాటర్‌షెడ్ అమలులో గ్రామ సంఘం బాధ్యతలు :**

- వినియోగదారులు / స్వయం సహాయక సంఘాలు / కూలీ బృందాల ఏర్పాటులో మద్ధతు
- బృందాల వార్షిక కార్యాచరణ ప్రణాళిక, గ్రామ స్థాయిలో సమగ్ర ప్రణాళిక తయారీ, క్రోఢీకరణలలో మద్ధతు.
- పనులు పూర్తి అయిన తరువాత సంబంధిత వినియోగదారుల / కూలీ బృందాలకు చెల్లింపుల కొసం గ్రామ పంచాయితీకి సిఫారసు చేయడం.

- అమలు దశలో వినియోగదారుల బృందాలు / కూలీ బృందాలకు చెల్లింపుల కోసం గ్రామ పంచాయితీకి సిఫారసు చేయడం.
- కార్యాచరణ ప్రణాళికల అమలు, పర్యవేక్షణ, సమీక్షలలో గ్రామ పంచాయితీకి మద్ధతు
- ఉత్పాదకత పెంపుదల, జోవనోపాధుల అభివృద్ధికి కేటాయించిన నిధులను గ్రామ పంచాయితీ నుంచి గ్రాంటు రూపేణా తీసుకుని వాటిని నిర్వహించడం (నిధుల విడుదల, పుస్తకాల నిర్వహయ, అప్పుల వసూళ్ళు, నివేదికలు ఇవ్వడం, జమా ఖర్చు లెక్కల తనిఖీ మొదలైనవి)
- బృందాల కార్యాచరణ ప్రణాళికలను సరిచూసి, ఆమోదించటం.
- కూలీ బృందాలు, వినియోగదారుల బృందాలు, గ్రామ పంచాయితీల మధ్య సమీక్షా సమావేశాలతో సహజవనరుల అభివృద్ధి పనుల అమలు పరంగా మొత్తం పని, అమలు సమయం, కూలీ రేట్లు వంటివి ఖరారు చేయటం.

**వాటర్‌షెడ్ అమలులో స్వయం సహాయక బృందం బాధ్యతలు :**

- గ్రామంలో పేదలను గుర్తించి వారి వనరులకు ఉత్పాదకత పెరుగుదల, జీవనోపాధుల మెరుగుదలకు సంబంధించిన ప్రణాళికలను తయారు చేయడం.
- తయారు చేసిన ప్రణాళికలను గ్రామ సంఘం ఆమోదం పొందడం.
- ఆమోదం పొందిన ప్రణాళికలు గ్రామ సంఘం నుండి అప్పుగా నిధులను స్వయం సహాయక బృందాలు పొందడం.
- బృందానికి వచ్చిన అప్పును వ్యక్తులు గాని, బృందం గాని ప్రణాళిక ప్రకారంగా అమలు పరుచుకోవడం
- అప్పును నిర్ణీత కాలంలో తిరిగి గ్రామ సంఘానికి చెల్లించడం.
- ఉత్పాదకత పెరుగుదల, జీవనోపాధుల పెరుగుదల పనులను పర్యవేక్షించటం.
- బృంద సమావేశాలలో, గ్రామ సభలలో పాల్గొని కార్యక్రమాన్ని అమలు తీరును సమీక్షించడం.

**చార్టు : వాటర్‌షెడ్ అమలులో వినియోగదారుల బృందం బాధ్యతలు :**

- స్త్రీ, పురుషులు సభ్యత్వం తీసుకొని బృందంగా ఏర్పడి పేరు, ఉద్దేశ్యాలు, నియమాలు, కట్టుబాట్లు నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం.
- భూమి, నీరు , వృక్ష సంపద, పశువులు సంరక్షణ అభివృద్ధికి వాటి ఉత్పాదకత పెంపుదలకి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం.
- ప్రణాళికలను వినియోగదారుల విధిగా బృందంలో చర్చించి, గ్రామ సభలో ఆమోదం సాధించడం.
- ప్రణాళికలు కోసం ప్రజా అంచనాలను తయారు చేసుకొని సమావేశాలలో చర్చించి తగు నిర్ణయాలను ఆమోదింప చేసుకోవడం.

- ఏపని, ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు, ఎప్పుడు చేస్తారు, ఎక్కడ చేస్తారు, ఎంత ఖర్చు అనేది సమావేశంలో తప్పనిసరిగా చర్చించి నిర్ణయం తీసుకోవడం.
- కూలీ బృందాలను ఉపయోగించి గాని, స్వయంగా పని చేయడం ద్వారా గాని పనులు అమలు చేసుకోవడం.
- పని అమలు జరుగుతున్నప్పుడు పర్యవేక్షణ చేయడం.
- పనులు అమలు జరిగిన తరువాత వాటి సంరక్షణ, నిర్వహణ, యాజమాన్య పద్ధతులు ఏర్పాటు చేసుకోడవం.

**చార్టు: వాటర్‌షెడ్ అమలులో కూలీ బృందం బాధ్యతలు :**

- బృందం సభ్యులు పనికి సంబంధించి శిక్షణ పొంది నైపుణ్యాలు పెంచుకోవడం.
- పనికి సంబందించిన ధరలు తెలుసుకొని, పని నాణ్యతకు కట్టుబడి ఉండటం.
- అవసరమైన పుస్తకాలు, (కూలీల హాజరు, కొలతల పుస్తకం, చెల్లింపు ఓచరు, రసీదులు, జమా ఖర్చు, బ్యాంకు పాసు పుస్తకం మొదలైనవి) నిర్వహించుకోవడం, అవసరమైతే వాలంటీరు సహాయం తీసుకోవడం.
- వినియోగదారుల బృందం వారీగా పనులను ఏఏ కూలీ బృందాలు చెయ్యాలో నిర్ణయించుకొని దాని ప్రకారం పనులు చేసుకోవడం.
- చేసిన పనికి వారం, వారం గ్రామ పంచాయితీ నుండి నేరుగా కూలీని డబ్బును చెక్కు రూపంలో పొందడం.
- శిక్షకులు గ్రామ పంచాయితీకి, గ్రామ సంఘానికి  ఈ క్రింది వ్యక్తుల, సంస్థల నుండి ఎటువంటి సహాయం పొందవచ్చునో తెలియపరచాలి.

**చార్టు: పరివాహక ప్రాంత కార్యదర్శి (వాటర్‌షెడ్ సెక్రటరీ) విధులు**

1. గ్రామ పంచాయితీ వాటర్‌షెడ్ సమావేశాల్లో తీర్పులను వ్రాసి వాటి అమలుకు తోడ్పడుట.
2. గ్రామ పంచాయితీ మరియు వాటర్‌షెడ్ అసోసియేషన్‌కు సంబంధించిన రికార్డులు వ్రాసి ఆడిట్‌కు అందజేయుట
3. నెలవారి ప్రోగ్రెస్ రిపోర్టును తయారు చేయుట
4. స్వయం సహాయక సంఘాల, వినియోగదారుల బృందాల సమావేశాల్లో పాల్గొని వారికి లెక్కలు వ్రాయుట.
5. MDT and WDT ల నుండి సాంకేతిక సలహాలు తీసుకుని పనులు చేయించుట
6. శిక్షణా కార్యక్రమాల ఏర్పాటుకు తోడ్పడుట
7. వాటర్‌షెడ్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ఇతర గ్రామ సంస్థలతో కలసి పని చేయుట.
8. వాటర్‌షెడ్ సంబంధిత గ్రామ ప్రజలందరికి అందుబాటులో ఉండుట.

**చార్టు: ప్రాజెక్టు ఫెసిలిటేషన్ ఏజన్సీ (PFA) విధులు:**

1. నలుగురు వాటర్‌షెడ్ డవలప్‌మెంట్ టీం సభ్యులను నియమించుకొనుట.
2. గ్రామ పంచాయితీ సభ్యులకు ప్రజలందరికీ వాటర్‌షెడ్ పథకంపై అవగాహన కల్పించి వారిని సంఘటిత పరుచుట.
3. వాటర్‌షెడ్ అభివృద్ధికి గ్రామ పంచాయితీ తీర్మానం పొందుట
4. వేర్వేరు (వ్యవసాయ కూలీలు, గొర్రెలు, మేకల కాపర్ల సంఘాలు, మహిళా సంఘాలు, వినియోగదారుల సంఘాలు) స్వయం సహాయక సంఘాలను ఏర్పరుచును.
5. సందర్శనలను, సదస్సులను ఏర్పాటు చేసి వాటర్‌షెడ్ పై గ్రామస్తులకు అవగాహన కల్పించుట.
6. పంచవర్ష, వార్షిక ప్రణాళికలను తయారు చేయుట.
7. ప్రణాళిక ప్రకారం పనులు జరిగేట్లు చూడటం
8. వాటర్‌షెడ్ అభివృద్ధి నిధి సేకరణ జరిగేట్లు చూడటం
9. శిక్షణావసరాలను గ్రామస్థులు గుర్తించేటట్లు చేసి వారిని సమీకరించడం
10. వాటర్‌షెడ్ కార్యక్రమాలను సమీక్షిస్తూ నెల వారీ రిపోర్టులను MDT కి పంపించుట

**చార్టు: వాటర్‌షెడ్ అభివృద్ధి బృందం (WDT) విధులు:**

ఒక PFA తరుపున నలుగురు WDT నిపుణులు పని చేయుదురు. కావున PFA విధులు WDT విధులు చాలా వరకు ఒకటే వాటితో పాటు ఈ క్రింది విధులను కూడా నిర్వహిస్తారు.

1. ఒక వాటర్‌షెడ్‌లో ఉప వాటర్‌షెడ్‌లను గుర్తించి అక్కడి పట్టాదార్లు మరియు భూమి వివరాలును సేకరించుట
2. వినియోగదారుల బృందాలను ఏర్పాటు చేయుట.
3. వివిధ మ్యాప్‌లను ఉపయోగిస్తూ నెట్ ప్లానింగ్ ద్వారా చేయవలసిన పనులను గుర్తించి వాటి ట్రీట్‌మెంట్ మ్యాప్‌ను తయారు చేయుట.
4. గుర్తించిన పనులకు అంచనాలు తయారు చేయుట.
5. వాటర్‌షెడ్ సంబంధిత పనులు చేసుకొనుటకు వినియోగదారుల బృందాలకు సాంకేతిక సలహాలను ఇచ్చుట.
6. పనుల కొలతలను మెజర్‌మెంట్ బుక్‌లో వ్రాయుట.
7. ప్రాజెక్టు పూర్తి అయ్యేసరికి అభివృద్ధి స్థిరంగా ఉండేటట్లు చేసి, సృష్టించిన ఆస్తులను వినియోగదారులే నిర్వహించేటట్లు చేయడం.


**జిల్లా నీటి యాజమాన్య సంస్థ :** ముందు జరిగిన సెషన్‌లో సంస్థాగత ఏర్పాట్లలో జిల్లా నుండి వాటర్‌షెడ్ పథకాన్ని పర్యవేక్షించే జిల్లా నీటి యాజమాన్య సంస్థ గురించి చర్చించిన విషయాలను గుర్తుచేయాలి. గ్రామ పంచాయితీ వార్షిక ప్రణాళికల ఆమోదం, అమలు, పర్యవేక్షణ విధానాల గురించి ఎప్పటికప్పుడు జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుండి సహాయ సహకారాలు పొందవచ్చునని తెలియపరచాలి.

**పద్ధతి 2 : రికార్డుల నిర్వహణ, పర్యవేక్షణ**

వాటర్‌షెడ్ ప్రణాళికలు, పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ, బాధ్యతలు నిర్వర్తించడంలో గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం పాత్రలను గుర్తించేలాగా శిక్షకులు తగినంత జాగ్రత్త వహించాలి. శిక్షణ పొందే వారు వారి బాధ్యతలను గుర్తించి. నెలవారీ సమావేశాలు నిర్వహించుకొని అమలును పర్యవేక్షించేలా ప్రోత్సహించాలి.

శిక్షకులు ఈ క్రింది రికార్డులను తప్పక గ్రామ పంచాయితీలో వాటర్‌షెడ్‌లకు సంబంధించి నిర్వహించాలని శిక్షణ పొందే వారికి బోర్డు మీద వ్రాసి చెప్పటం ద్వారా/చార్టును ఉపయోగించడం ద్వారా అవగాహనపర్చాలి.

**చార్టు : గ్రామ పంచాయితీలో వాటర్‌షెడ్‌కు సంబంధించి రిజిష్టర్ల నిర్వహణ**



1. నగదు పుస్తకం
2. ఆవర్జా పుస్తకం (Ledger)
3. తీర్మానాల పుస్తకం
4. కొలతల పుస్తకం
5. ఉద్యానవన, అటవీకరణ రిజిష్టర్
6. వాటర్‌షెడ్ అభివృద్ధి నిధి రిజిష్టర్
7. స్వయం సహాయక బృందాల రిజిష్టర్
8. వాటర్‌షెడ్ వినియోగదారుల సంఘాల రిజిష్టర్
9. వాటర్‌షెడ్ లబ్దిదారుల రిజిష్టర్
10. యాక్షన్ ప్లాన్ పుస్తకం
11. కమ్యూనిటీ అభివృద్ధి, శిక్షణ రిజిష్టర్
12. చెక్కు చెల్లింపుల పుస్తకం
13. సమగ్ర కుటుంబ అభివృద్ధి పథకం రిజిష్టర్
14. వాటర్‌షెడ్ ఆస్తుల రిజిష్టర్

- గ్రామ సంఘంలో, వినియోగదారుల సంఘంలో నిర్వహించాల్సిన రిజిష్టర్ల గురించి కూడా చర్చ ద్వారా విశ్లేషించాలి.

**పర్యవేక్షణ :**


- ప్రణాళికల ఆధారంగా వార్షిక ప్రణాళిక ఆమోదం పొందిన తరువాత నిధులు ఈ క్రింది అంశాల వారీగా పంపిణీ చేయబడుతాయి.

☞ గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం వాటర్‌షెడ్ అమలును నెలవారి సమావేశాలలో పర్యవేక్షిస్తూ స్వయంగా పనులు జరిగేటప్పుడు పర్యవేక్షణలు నిర్వహించాలి.

☞ పర్యవేక్షణ అమలులో ప్రక్రియలు పాటిస్తున్నామో, లేదో తెలుసుకొనటానికి ఉపయోగపడుతుంది. అదే విధంగా లోటు పాట్లు ఏమైనా ఉన్నట్లైతే తెలుస్తాయి. అన్ని అంశాలలో ప్రగతి సాధించిన తెలుస్తుంది.

☞ పర్యవేక్షణ చేయడం అంటే? ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎప్పటికప్పుడు పరిశీలించడం.

**పరిశీలనలో రకాలు :**



1. జమా ఖర్చులు, ఆర్థిక పరమైన లావాదేవీలు, భౌతిక పరమైన కట్టడాలను, ప్రక్రియలను పర్యవేక్షించుట.
2. అమలు ప్రక్రియలను వివిధ రకాలైన పద్ధతులు పాటించవచ్చును. ఉదాహరణ : చార్టులు ఉపయోగించి చేయడం. రికార్డులను పర్యవేక్షించటం, సమావేశాలలో చర్చించడం మొదలైనవి.
3. అమలు పరిస్థితిని పునరావలోకనం చేసుకోవడం : వాటర్‌షెడ్ ప్రారంభించక ముందు ఉన్న పరిస్థితిని, వాటర్‌షెడ్ అమలు జరుగుతున్న క్రమంలో వచ్చిన మార్పులను ఎప్పటికప్పుడు నివేదికల ద్వారా పర్యవేక్షించుకోవడం, సమీక్షించుకొనడం.

**శిక్షకులకు సూచనలు :** గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం విధులు – బాధ్యతలు నిర్వర్తించేటప్పుడు ఈ క్రింది విషయాలు తప్పక పాటించాలని చర్చింపచేయాలి.

- వాటర్‌షెడ్ అమలు, పర్యవేక్షణలో గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం ముఖ్య పాత్ర వహిస్తాయని వారి పాత్రలను విశ్లేషించేటప్పుడు వత్తి చెప్పాలి.
- వాటర్‌షెడ్ సమావేశాలు తప్పక నిర్వహించుకోవాలని వారికి వారే గుర్తించేటట్లు చేయాలి.
- అవసరాన్ని బట్టి పనుల పర్యవేక్షణకు, వాటర్‌షెడ్ అమలుకు గ్రామ పంచాయితీ సభ్యులు, రైతులు, గ్రామ సంఘం సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని పర్యవేక్షణ బాధ్యతలు వారికి అప్పజెప్పవచ్చును.
- వారు వాటర్‌షెడ్ సమావేశంలో తాము పర్యవేక్షణలో గమనించిన విషయాలను చర్చింపచేయాలి. సమస్యలపై తగు నిర్ణయాలు సమావేశాలలో తీసుకోవాలి.
- అందుకు తప్పక గ్రామ పంచాయితీ సర్పంచ్, గ్రామ సంఘం సభ్యులు, వినియోగదారుల బృందం సభ్యులు, కూలీ బృందాల సభ్యులు సమావేశాలకు హాజరు కావాలని తెలియజేయాలి.

**పద్ధతి – 3 :సమన్వయంపై 'రీచ్ ది కార్నర్' ఆట ఆడించాలి.**

**ఆట ఆడించే విధానం :**

- ముందుగా శిక్షకులు శిక్షణ పొందేవారిని గుండ్రంగా వలయాకారంలో నిలబడమని సూచన ఇవ్వాలి. అలా నిలబడిన తరువాత శిక్షకులు కూడా వారితో పాటు వలయంలో వుండి ఈ విధంగా చెప్పాలి.
- ఈ గదిలో నాలుగు మూలలు వున్నవి. మీరు మనసులో మీకు ఇష్టమైన మూలను ఎంపిక చేసుకొనమని చెప్పాలి. అది పైకి చెప్పరాదని చెప్పాలి.

- తరువాత చేయి, చేయి పట్టుకుని అందరూ ఒకేసారి తమ కిష్టమైన మూలకు వెళ్ళడానికి ప్రయత్నించమనాలి. (అలా సాధించలేరు)
- మరొకసారి ప్రయత్నించమని చెప్పాలి. అప్పుడు కూడా సాధించలేరు.

  తరువాత శిక్షకులు ఇప్పుడు ఏంచేయాలి? అని ప్రశ్నించాలి. ఈ నాలుగు అవసరాలు, గ్రామ అవసరాలు. మరి వీటిని ఎలా సాధించాలి. ఉదా : సన్న, చిన్న కారు రైతులకు ఉత్పాదకత పెంపుదలకు సహకారం, పేద కూలీలకు ఉపాధి కల్పన, పేదలకు జీవనోపాధుల కల్పన, గ్రామ సంఘాలు సహజవనరుల పర్యవేక్షణ, రైతు సంఘాలు సహజవనరుల పనులను నిర్వర్తించుకొనడం మొదలగు అంశాలు అని చెప్పాలి. వీటిని సాధించడానికి ఏంచేయాలి? అని జవాబు రాబట్టి అందరం చర్చించి ఇవన్నీ కలసికట్టుగా సాధించాలి. ప్రాధాన్యతా క్రమంలో అవసరాలను గుర్తించాలి. అందరికీ ప్రతి ఒక్క విషయంపై అవగాహన ఉండాలి, తప్పక మీటింగులు పెట్టుకొని చర్చించుకోవాలి. ఇవన్నీ ఒక ప్రణాళికా బద్ధంగా, ఉన్నత ప్రమాణాలతో, గ్రామంలో కూలీలకు ఉపాధి కల్పించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు ఇచ్చే పనులను సాధించాలని తెలియజేయాలి. మన గ్రామాన్ని మనమందరము ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుకోవాలని ప్రోత్సహించాలి.

## వాటర్‌షెడ్ అమలుపై పాట - 1

<H• 3EEL,,K3y,,K3xárV¶bI

పల్లవి : నేల తల్లికి పచ్చపచ్చని బెడ్డూ
తెచ్చి పరచడానికొచ్చెనమ్మ వాటర్‌షెడ్డూ

చరణం : చేయి చేయి కలుపమని శ్రమధానం చెయ్యమనే
సఘతులే సెప్పుకొని సంఘాలె పెట్టమనే
సేద్యానికి సాగునీరు సాధననే ధ్యేయమని
వెన్నుతట్టి మనముందుకొచ్చిందమ్మా...............
వేగిరమె రారమ్మని పిలిచిందమ్మా.

॥నేల ॥

చరణం : ఎంత వాన కురిసిన ఏమి ఫలమున్నదని
వాగులయ్యి వఱ్రెలయ్యి పరుగులు తీస్తున్నదని
పరుగులల్లో భూసారం తిరిగి పోతున్నదని
తెలువ నోళ్ళకు తోవ జూపవచ్చిందమ్మా...........
తనవంతు సహకారం ఇస్తుందమ్మ

॥నేల ॥

చరణం : రైతన్నలు కూలన్నలు కరువుకు గురికావద్దని
పులుసు బువ్వ కోసమని వలసలు పోకూడదని
కరువునంత కడిగి వేసి ఆంధ్రరాష్ట్ర పరువు నిలుప
పరుగెత్తి పల్లె పల్లె కొచ్చిందమ్మా
ప్రగతి బాట నడవమని చాటిందమ్మా ॥నేల ॥

ఈ పాట పాడిన తరువాత గ్రామ పంచాయితీ విధుల నిర్వర్తనలో ప్రజల సహకారం తప్పక అవసరమని, ప్రజల సహకారం ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి సాధించటం సులభతరం అవుతుందని తెలియపరచాలి.

గ్రామ పంచాయితీ, గ్రామ సంఘం, రైతు బృందాలు, కూలీ బృందాలతో కలసి వాటర్‌షెడ్ పథకంలో అమలవుతున్న భూమి, వ్యవసాయ, పశుగణ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఉత్సాహంగా కదలాలని ప్రోత్సహించాలి. పేదలు, మహిళలకు చిన్న చిన్న వ్యాపారాల ద్వారా, ఉపాధి మార్గాలు అన్వేషించుకునేటట్లు ప్రోత్సాహం అందించడం మన బాధ్యతగా గుర్తించాలని తెలియపర్చి, వారు చిన్న వ్యాపారాలు పెట్టుకోవడానికి శిక్షణల కొరకు ప్రణాళిక చేసుకోవాలని ప్రోత్సహించాలి.